బడ్జెట్లో కార్మిక కర్షకులకు మొండిచేయి

- కేంద్ర ప్రభుత్వ విధానాలపై

కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ర్యాలీ ధర్నా



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కేంద్రప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్మికులకు కర్షకులకు వ్యవసాయ కూలీలకు నిధులు కేటాయించకుండా మోడీ మొండి చెయ్ చూయించాడని కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు. బుధవారం దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా మున్సిపల్ టౌన్ హాల్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి గడియారం చౌరస్తా, పాత బస్టాండ్, తెలంగాణ చౌరస్తా వరకు భారీ ప్రదర్శనతో చేరుకొని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ, ఏఐటీయూసీ ,టీయూసీఐ, ఆల్ ఇండియా కిసాన్ సంగం, ఆల్ ఇండియా కిసాన్ యూనియన్, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కిల్లె గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి ,పి సురేష్, అల్వాల్ రెడ్డి అరుణ్ కుమార్, వెంకటేష్ , సాంబశివుడు మోహన్, కొండారెడ్డి, లక్ష్మయ్య ,జగన్, దీప్లా నాయక్, గోపాల్ నాయక్, రంగయ్య ,వర్ధగాలన్న సాధన , చంద్రకాంత్, రాజ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో కార్మిక, కర్షక ,వ్యవసాయ కూలీలకు మొండి చేయి చూపిందని. కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందని, రైతులకు గిట్టుబాటు ధర ప్రకటించలేదని, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ బడ్జెట్ తగ్గించి మోసం చేసిందని, దేశ బడ్జెట్ను కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులై న అదాని అంబానీలకు కట్టబెట్టిందని, దేశాన్ని దివాలా తీయించే విధానాలు చేపట్టిందని, తెలంగాణకు మొండి చేయి చూపడమే కాకుండా ,జిల్లాకు ఏమాత్రం న్యాయం చేయలేదని, స్కీం వర్కర్లకు బడ్జెట్ తగ్గించిందని, ఆశా వర్కర్లకు బడ్జెట్లో మొండ చేయి చూపించిందని , ఎల్ఐసి లో 100% ఎఫ్డిఐ లను ప్రవేశపెట్టిందని భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజె ప్పాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని దీన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. స్కీమ్స్ వర్క్ లను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు 26,000 అమలు చేయాలని, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తుంటే రోజుకు వేతనం 178 రూపాయలు ప్రకటించడం అంటే కార్మికులను దివాలా తీయించడమేనని, ఎనిమిది గంటల పనిని 12, 14 గంటలకు పెంచబోతుందని, కార్మిక కర్షక వ్యవసాయ కూలీలకు నష్టం కలిగించే విధానాలు చేపడుతుందని, జిల్లాకు కొత్త రైల్వే లైన్కు గాని ,పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కానీ ఏ ఒక్కటి ప్రకటించలేదని .ఈ బడ్జెట్ కార్పొరేట్ బడ్జెట్ గా అభివర్ణించారు. మోడీ తన విధానాలను మార్చుకొని ప్రజానుకుల కార్మిక, రైతు అనుకూల విధానాలను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు లేనిచో ఉధృతంగా పోరాటాలు చేసి బిజెపి మోడీ మెడలు వంచడానికి కార్మిక కర్షక వ్యవసాయ కూలీల ఐక్యతతో ప్రజా పోరాటాలను చేపడతామని వారు హెచ్చరించారు ఇందులో శశికళ, యాదమ్మ ,అమృత, పద్మ గోనె ల రాములు , బాలు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు తెలంగాణ చౌరస్తాలో గంటనరా పైగా నిరసన చేసి, ధర్నా నిర్వహించి పెద్దపెట్టున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

పేదలకు భూమి ఇవ్వాలి

- టీవీవీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య



నవతెలంగాణ - హన్వాడ

మండల కేంద్రం లో ఉన్న సర్వే నెంబర్ 718లో 300ల ఎకరాల మిగులు భూమి నీ పేదలకు పంచాలని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వెంకటయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం తెలంగాణ సర్వీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ. నాగన్న ఆధ్వర్యంలో 50మంది భూమి లేని కూలీలా తో హన్వాడ గ్రామం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ ధర్నా నిర్వహిచారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఎం వెంకటయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వులను అమలు చేసి భూమి లేని పేదలకు భూమి ఇవ్వాలని అన్నారు 318సర్వే నెంబర్ లో మిగులు భూమి 300ఎకరాలు ఉన్నాడని అన్నారు అట్టి మిగులు భూమి 40మంది కి జనవరి 27న హైకోర్టు ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చిందని అన్నారు ఈ తీర్పుని అమలు చేయాలనీ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది అని అన్నారు లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడుతమని అన్నారు అనంతరం డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని రెవిన్యూ అధికారులకు అందజే యడం జరిగింది ఈ కార్యక్రమం లో తెలంగాణ మల్టి పర్పస్వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహిళ కార్యదర్శి గోనెలా జ్యోతి నాయకులు రాజు మల్లె పూగు శ్రీనివాస్ దన్నరం స్వాతి జి నర్సిములు జుక్యా నాయక్ దొర్రితండా సల్లోనిపల్లి కోయిలకొండ మండలం అభంగపట్నం గ్రామాల రైతులు పాల్గొన్నారు.


బేటి బచావో బేటి పడావో..



నవతెలంగాణ - మహబూబ్ నగర్

బేటి బచావో.. బేటి పడావో.. కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ) నుంచి ఎంవీఎస్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో మహిళా శిశు సంక్షేమ అధికారిణి జరీనా బేగం, ఎంవీఎస్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పద్మావతి,లీడ్ బ్యాంక్ మేనేజర్ భాస్కర్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మాస్ మీడియా అధికారిణి మంజుల, పోలీస్ డిపార్టుమెంటు శాఖ షీ టీమ్స్, సీడీపీవోలు, సూపర్ విసోర్స్ మహిళా ఉద్యోగులు, విద్యార్థులు మహిళా,శిశు,దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ , మహిళాసాధికారత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ కులగణనపై హర్షం



నవతెలంగాణ - మహమ్మదాబాద్

తెలంగాణ రాష్ట్రంలో జోడయాత్రలో భాగంగా రాహుల్ గాంధీ కుల గణనపై ఇచ్చిన హామీ మేరకు బీసీ కులగణన అమలు చేసిన సంద ర్భంగా అసెంబ్లీలో కులగనన రిజర్వే షన్ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు హెచ్. బాలముకుందాం హర్షం వ్యక్తపరుస్తూ బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి ఎమ్మెల్యేలకు ముఖ్యంగా పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

చదువును నిర్లక్ష్యం చేయ్యొద్దు : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

చదువును నిర్లక్ష్యం చేయవద్దు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణం లోని రేయిన్ బో హైస్కూల్ తో పా టు చైతన్య హైస్కూల్లో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు తన సొంత నిధులతో ఉచితంగా డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను అందించి వారికి ఆల్ ది బెస్ట్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవతరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించి మహబూబ్ నగర్ కు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. రానున్న 50 రోజులు చదువు పైన దృష్టి పెట్టి టివి, సిని మాలకి దూరంగా ఉండాలని చెప్పారు. ఇప్పుడు కష్టపడితేనే భవిష్యత్తు బాగుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మమత, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి పేరుతో ఇండ్లు కూల్చివేత

- రహదారులకోసం సాగుభూములు ధ్వంసం
- సమాచారం లేకుండా ఇండ్ల పైకి బోల్డోజర్లు
- పరిహారం అడిగితే పోలీసుల చేత గెంటివేత
- 100 ఏళ్లుగా నివాసముంటున్న ఇండ్లు కండ్ల ముందే కూల్చివేసిన అధికారులు
- రియల్ఎస్టేట్ వ్యాపారుల కోసమేరహదారులు
- ఆందోళనలో నిర్వాసితులు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సాగు భూములు లేకున్నా పొద్దస్తమానం పనిచేసుకొని రాత్రికి సేద తీరడానికి ఇల్లు ఉంటే అదే పదివేలు అనుకున్నాం. మేము పడుతున్న కష్టాలను ఏ నాయకుడు తీర్చలేదు. ఉపాధి కోసం సహాయం చేయమని అడిగితే ఎమ్మెల్యేలు సర్పంచులు కాదు పొమ్మన్నారు. అయినా సరే రెక్కాడితే గాని డొక్కనిండని బడుగు, బలహీన వర్గాల ప్రజలు కూలి పనులు చేసుకుంటూ తాము నిర్మించుకున్న ఇంట్లోనే కాలం వెళ్లదీస్తున్నారు. మరికొందరు రైతులు తమ తల్లిదండ్రులు సంపాదించిన ఎకరం రెండు ఎకరాల భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు లాభాల కోసం రహదారిని ఇండ్ల మీద నుండి వేస్తున్నారు. మరికొందరి సాగు భూముల నుంచి జాతీయ రహదారులు వేయడం వల్ల వీరు నిర్వాసితులై లబోదిబోమని మొత్తుకుంటున్నారు. నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించడంతోపాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని పలు పార్టీలు ప్రజాసంఘాలు కోరుతున్నాయి. చారగొండ తాడూరు మండల పరిధిలో నిర్మిస్తున్న జాతీయ రహదారి పట్ల నిర్వాసితుల అగ్రహం పై ప్రత్యేక కథనం. మూడు సంవత్సరాలుగా జడ్చర్ల కోదాడ జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయి. జాతీయ రహదారి పనులను గ్రామాల నుంచి కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలను వెతకాల్సి ఉంది. చారగొండ మండల కేంద్రం వరకు రహదారి పనులు పూర్తి చేశారు. ఆ తర్వాత కొందరు బీఆర్ఎస్ నాయకులు తాము కొనుగోలు చేసిన భూములకు ధరలు పెరగాలన్న అత్యాశతో గ్రామములోని కొంతమంది పేదల ఇండ్లను కూల్చి రహదారి నిర్మాణం చేపడుతున్నారు. ఎలాంటి సమాచారం లేకుండా మంగళవారం సాయంత్రం బుల్డోజర్లు జేసీబీలను తెచ్చి పోలీసుల బందోబస్తు మధ్య కూల్చి వేశారు. నిర్వాసితులు కూల్చివేతలను ఆపాలని వస్తే పోలీసుల చేత అరెస్టు చేయించారు. చారకొండకు చెందిన పర్వత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అశోక రెడ్డికి 9 గదుల ఇంటిని నేల మట్టం చేశారు. వీరిది 900 గజలకు పైగా స్థలం ఉంది. బొల్లంపల్లి కృష్ణయ్య కు 16 గదుల స్థలం ఉంది. గతంలో ఈ స్థలానికి కోటి రూపాయలు అడిగారు. అయినా అమ్మ లేదు. ఇప్పుడు పది లకలు చేతుల పెట్టి. ఇల్లు కూల్చారని బాధితులు లబోదిబోమంటున్నారు. బాల్ నారి అంజమ్మ అన్నపూర్ణమ్మ వెంకట నర్సు శిరీష బాలయ్య గుండె కృష్ణయ్య గిరిజమ్మ యాదమ్మ బాలయ్య అనసూయ అన్నపూర్ణమ్మ బాల్నారి మర్రిపల్లి విష్ణు కొప్పు కవిత తదితరుల 40కి పైగా చేశారు. వీరికి ఇతరత్రా సాగు భూములు ఏమి లేవు. ఉద్యోగాలు అసలే లేవు. ఉండ డానికి ఇల్లు తప్ప మరి ఏ ఇతర ఆస్తులు వారికి లేవు. ఈ పరిస్థితుల్లో వారి ఇండ్లను నేలమట్టం చేస్తే వారి జీవనం ఎలా సాగుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భయభ్రాంతులకు గురిచేస్తూ ..

చారకడ గ్రామంలో బాధితుల. ఇండ్లు కూల్చడానికి వచ్చి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ముఖ్యంగా రైతులకు పరిహారం ఇచ్చి మరోచోట ఇల్లు నిర్మించి ఇస్తే ఎవరికీ ఎలాంటి అభ్యంతరం లేదు. ఇవేవీ ఇవ్వకుండా కూల్చడం వల్ల వచ్చే వ్యతిరేకతను అణచడానికి గ్రామానికి 200 కు పైగా పోలీసులు వచ్చారు. ముగ్గురు డాక్టర్లు 108 అంబులెన్స్, ఫైర్ ఇంజన్, జేసీబీలు వచ్చి గ్రామంలో అల జడి రేకెత్తించేలా వ్యవహరించారు. రహదారి వెంట రోడ్డు వేస్తే ఎవరికి ఎలాంటి అభ్యంతరం లేదు. విస్తరణ పేరుతో బైపాస్ నిర్మాణం చేసి పేదల బతుకులు చీకట్లు నింపేలా వ్యవహరిస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుండె బాలమ్మ, అనసూయ, అన్నపూర్ణమ్మ బాల్నారి మర్రిపల్లి విష్ణు కు చెందిన ఇండ్లు కూల్చి వారికి ఎలాంటి పరిహారం ఇవ్వలేదు. తాడూరు మండల కేంద్రంలో సైతం ఇదే పరిస్థితి నెలకొన్నది. కల్వకుర్తి నుండి కొల్లాపూర్ వరకు సోమశిల సిద్దేశ్వరం పూర్తి చేయడంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న జాతీయ రహదారి పనులు చక చక జరుగుతున్నాయి. తాడూరు మండల కేంద్రానికి వచ్చే సమయానికి గతంలో దళితుల భూముల నుంచి

సర్వే చేయగా ఆందోళన ఫలితంగా దారి మళ్లించారు. ఇప్పుడు తిరిగి పాత రహదారి నిన్నే సర్వే చేసి భూములు ఇవ్వాలని అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. దళితుల భూముల నుండి జాతీయ రహదారి నిర్మాణ పనులు చేయరాదని ఆందోళనకు దిగి ఇద్దరు రైతులు ఆత్మహత్యలకు సైతం పాల్పడ్డారు. పరిస్థితి ఇంకా సద్దుమనగ లేదు . అధికారులు బడుగు బలహీన వర్గాలు పేదల భూములు ఇండ్లనే లక్ష్యంగా చేసుకొని నిర్మి స్తున్న రహదారి పనులను వెంటనే నిలిపేసి బాధితులకు పరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు మొదలుపెట్టాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

మేం ఎలా బతకాలి..



మా అమ్మ నాన్న,తాత ముత్తాతల నుంచి ఇదే ఇంట్లో ఉంటున్నాం. పొద్దస్తమానం కష్టం చేసి ఎండకు వానకు చలికి ఈ ఇంట్లోనే తల దాచుకుంటున్నాం. బైపాస్ రోడ్డు నిర్మాణం పేరుతో మా ఇండ్లను కూల్చివేశారు. ప్రభుత్వం మాకు ఎలాంటి ఇల్లు నిర్మించకుండా కూల్చివేయడం అప్రజాస్వామికం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేదలకు నిర్మాణాలు చేసి ఇవ్వాలి.

- కృష్ణయ్య గౌడ్ , నిర్వాసితుడు, చారగొండ.

సాగు భూములు లేకుండా ఎలా బతకాలి ..



మా కుటుంబమంతా ఈ భూమి మీద ఆధారపడి జీవిస్తున్నాము. జాతీయ రహదారి పేరు ఈ భూమి తీసుకుంటే మే నెల బతకాలి. గతంలో చేసిన ఆందోళన ఫలితంగా మా భూముల నుండి కాకుండా ఇతర ప్రాంతం నుండి రోడ్డు కోసం సర్వే చేశారు. ఇప్పుడు మా భూములే లక్ష్యంగా రోడ్డు వేయడం సరికాదు.

- కాశన్న , భూ నిర్వాసితుడు, తాడూర్.

పేదలకు న్యాయం చేయాలి..



కొంతమంది నాయకుల మెప్పు పొందడానికి జాతీయ రహదారి మలుపు తిప్పడం. పేదలు దళితులు బీసీలు ఉండే ఇండ్ల పై నుంచి వారు సాగు చేసుకునే భూములపై నుండి జాతీయ రహదారి వేయడం. అధికారులు స్పం దించి జాతీయ నిర్మాణం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలి.లేకపోతే బాధితుల ఆగ్రహానికి గురికగా తప్పదు.

- వర్ధమ్ పర్వతాలు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్.

సాయుధ పోరాటంలో పాటే ఆయుధం

- ప్రారంభమైన సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాలు
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

నిజాంకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటంలో పాటయే ఆయుధం అయిందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణం లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కవిగా, కళాకారుడిగా, మహా వాగ్గేయకారుడిగా అంతకు మించి జీవితమంతా కష్టజీవుల కోసం అంకితం చేసిన వ్యక్తి సుద్దాల హను మంతు అని చెప్పారు. తెలంగాణ జాతి యావత్తుని తన కవితలతో మేల్కొలిపిన మహాకవి సుద్దాల హనుమంతు అని ఆనాడు సాయుధ పోరాటంలో ఆయన రాసిన "పల్లెటూరి పిల్లగాడ పసులగాసే " పాట ఎందరినో ప్రభా వితం చేసింద న్నారు.ఆయన కవితలో ఆవేశంఉంటుంది.ఆ అర్థాల్లో ఆలోచన ఉంటుం దన్నారు. ఆ భావాల్లో సామాజిక స్పృహ ఉంటుందని. సామాజిక స్పృహ తో ఆవేశంగా అర్థవంతంగా చేసే ఆలోచనే సుద్దాల హనుమంతు సాహిత్యం అని చెప్పారు. వారి వారసత్వాన్ని సజీవంగా ఉంచడానికి ఈ కార్యక్రమం నిర్వహిం చడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఇంకా నిర్వహిం చాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా సుద్దాల హనుమంతు జీవితం సాహిత్యం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఉత్సవాల్లో.. ఆట పాట

బుధవారం విద్యార్థులను సీనియర్, జూనియర్ గా విభజించి జానపదనృత్యం, చిత్రలేఖనం, కోలాటం, శాస్త్రీయ నృత్యం, లఘు నాటిక, రెండో రోజు గురువారం వెస్ట్రన్ డాన్స, కవి సమ్మేళనం, బతుకమ్మ, ఏకపాత్ర అభిన యం, జానపద గేయాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నమీబియా దేశపు పూర్వపు మాజీ మంత్రి బెర్నార్డ్, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, బెక్కెం జనార్ధన్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డాక్టర్ జె.రాంమోహన్, జగపతి రావు, భూపతిరావు తదితరులు పాల్గొన్నారు.





రూ.2.50 కోట్లతో.. నూతన గ్రంథాలయ భవనాల నిర్మాణం



మహబూబ్ నగర్ :

మహబూబ్ నగర్ జిల్లాలో 2.50 కోట్లతో కొత్తగా గ్రంథాలయ భవనాల నిర్మాణం చేపడుతున్నట్లు గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి తెలిపారు. బుధవారం కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన 2025- 26 సంవత్సర బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పుస్తకాలు పేపర్ల పట్ల ప్రజలు యువతలో వస్తున్న స్ఫూర్తిని తీసుకొని గ్రంథాలయాల భవనాలు అవసరం ఉందని గుర్తించామని తెలిపారు. అడ్డాకల్ నవపేట మండల కేంద్రాలలో కొత్తగా భవనాలు నిర్మిస్తామని అందుకు ప్రణాళిక రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కొన్ని భవనాల మరమ్మతులు చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి శ్రీనివాస్, ఎండి సుమన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ సంపత్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బీసీలను వంచించేందుకు కుట్ర

- భాజపారాష్ట్ర కోశాధికారి శాంతకుమార్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కుల గణన నివేదికతో కాంగ్రెస్ పార్టీ బీసీలను వంచించే కుట్ర చేస్తుందని తేలిపోయిందని భాజపా రాష్ట్ర కోశాధికారి శాంత కుమార్ అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా భాజపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో శాంత కుమార్ మాటాడారు. మూడు కోట్ల 92 లక్షల జనాభా ఉన్న బీసీ లను మూడు కోట్ల యాభై లక్షలు గా తక్కువ చేసి చూపించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. స్థానిక సంస్థల పోరులో ఎలాగైనా నెగ్గుకు రావాలనే కపట బుద్ధితో బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తూ తద్వారా బీసీ రిజర్వేషన్లను తగ్గించవచ్చునే కుట్రకు కాంగ్రెస్ పార్టీ తెర లేపిందన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేసామని చెప్పుకోవడానికి మాత్రమే ఈ నివేదికను బహిర్గతం చేశారన్నారు. బీసీ కులగణన నివేదిక బాధ్యతను పొన్నం ప్రభాకర్ లాంటి బీసీ నాయకులకు ఇవ్వకుండా అగ్ర కుల స్తుడైన ఉత్తమ్ కుమార్‌రెడ్డికి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. దేశంలో మొట్టమొదటిసారిగా జాతీయ బీసీ కమిషన్ ను ఏర్పాటుచేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వాన్నిదన్నారు. చట్టసభల్లో

మహిళలకు 50శాతం రిజర్వేషన్ వైపుగా అడుగులు వేసింది కూడా తమ ప్రభుత్వమే అన్నారు. సమీప భవిష్యత్తులో బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పన వైపు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలు బీసీలను అడుగడుగున వంచించాయన్నారు. బీసీలు రాబోవు ఎన్నికల్లో ఇరు పాటిలకు బుద్ధి చెప్పే విధంగా సంసిద్ధం కావా లన్నారు. ఈ సమావేశంలో భాజపా మాజీ మున్సి పల్ ఫ్లోర్ లీడర్ అచ్చు గట్ల అంజయ్య, నాయకులు నంబి రాజు, కౌకుంట్ల ఆంజనేయులు, పిల్లి సూర్య నారాయణ, శ్రీకృష్ణ, నీరంజన్, మఠం మయుర్నాథ్, జేట్టం మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్వీకేలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శికి సన్మానం

నవతెలంగాణ-వనపర్తి

హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శి జాన్ వేస్లీని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో వనపర్తి జిల్లా నాయకులు జబ్బార్, మిలీనియం బ్యాచ్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేణుగోపాల్, రేమద్దుల గ్రామ సమన్వయ కర్త గుంటి వెంకటయ్య, మోటూరి శివయ్య, ఆవుల నిరంజన్, అన్నే కృష్ణయ్య, మోడల నర్సింహాలు ఉన్నారు.

రోగులందరికీ వైద్య సేవలు అందించాలి : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-మదనాపురం



మండలంలోని రోగులందరికీ వైద్య సేవలు సక్రమంగా అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. నా పురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని బుధవారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. ప్రతి గ్రామంలో ఉన్న బీపి, షుగర్, టిబి, క్యాన్సర్ పేషంట్లపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలలో రెండు ఏఎన్సి రిజిస్ట్రేషన్ ఉండాలన్నారు. ఆస్పత్రిలో డెలివరీల సంఖ్యను పెంచాలన్నారు. మందుల పంపిన వివరాలు, రోగుల చికిత్సలపై రికార్డులు సక్రమంగా ఉండాలని సూచించారు. గ్రామాలలో ఉన్న సబ్ సెంటర్లలో చికిత్సలపై ఆరాధిసి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ పరిమళ, డాక్టర్ భవాని రెడ్డి, డాక్టర్ రతన్, డాక్టర్ ముజఫర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను సవరించాలి

- ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం

నవతెలంగాణ-వనపర్తి



పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వెంటనే సవరించాలని, లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చా, సీఐటీయూ, ఏఐటీయూసీ, టీయూసీఐ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో సమీపంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, టీయూసీఐ జిల్లా నాయకులు గణేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి పాల్గొని ప్రసంగించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజావ్యతిరేక విధానాలు వ్యతిరేకిస్తూ కేంద్ర బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇచ్చి సంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలకు తగిన బడ్జెట్ కేటాయించకుండా దేశ సంపదను దోపిడి చేసే విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త నిరసనలు చేస్తున్నామన్నారు. ఈ బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం చేసిందని, ఈ రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్న తెలంగాణకు రావాల్సిన నిధులు తేవడంలో పూర్తిగా బీజేపీ విఫలమైందన్నారు. తక్షణమే కార్మిక, కర్షక, వ్యతిరేకమైన బడ్జెట్‌ను సవరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి, జిల్లా ఉప కార్యదర్శి గోపాల కృష్ణ, జిల్లా నాయకులు రమేష్, బజార్ హమాలి యూనియన్(సీఐటీయూ అనుబంధం) పట్టణ అధ్యక్షులు చంద్రయ్య, నాయకులు గోవిందు, శివ, దొర స్వామి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం..

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ అనుకూల బడ్జెట్‌గా ఉందని, బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గంధం మదన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ ఆరోపించారు. బుధవారం వనపర్తి పట్టణంలో బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక బడ్జెట్ ప్రతులను రాజీవ్ గాంధీ చౌరస్తాలో బుధవారం దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి కల్పన కార్మిక భద్రతకు సంబంధించిన అంశాలు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించా లేఖ పోవడం అన్యాయమని విమర్శించారు. కార్యక్రమంలో బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు డీకే. కురుమన్న, టౌన్ అధ్యక్షులు బాలస్వామి, కార్యదర్శి రాబర్ట్, బాలరాజు, పుల్లన్న, గట్టన్నా రవి, పోగు మన్యం, హనుమంతు, బాలపీరుర జి.అంజి, ఎల్లన్న, విజయ్ కుమార్, భాస్కర్, నాగశేషు, దేవేందర్, నాగరాజు, డి.అంజి, మురళి, సామేలు, రమేష్, ఏసు తదితరులు ఉన్నారు.



వీపనగండ్ల : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ కంపెనీలకు అంబానీ, ఆదానీలకు కడుపు నింపే బడ్జెట్‌గా ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు అన్నారు. కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా చిన్నంబావి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులకు రైతంగానికి, మిత్రులకు ప్రజలకు, వ్యవసాయ కూలీలకు వ్యతిరేకంగా బడ్జెట్ ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తిరిగి బడ్జెట్‌ను పునర్ పరిశీలించి కార్మికులకు రైతందానికి వ్యవసాయ కూలీలకు అనుకూలంగా బడ్జెట్ రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాయకులు ఎం.వెంకటయ్య, పుల్లన్న, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

బూతుస్థాయి ఏజెంట్లను నియమించుకోండి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి



త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు బూతు స్థాయి ఏజెంట్లను నియమించుకొని అట్టి జాబితా సమర్పించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోపాల్‌పేట మండల పరిధిలోని జింకలబీడు తాండ గెజిట్‌లో ఘనపూర్ మండల పరిధిలోనివిగా పేర్కొనగా, దానిని తిరిగి గోపాల్ పేట మండలంగా సవరించడం జరిగిందని పార్టీ ప్రతినిధుల దృష్టికి తెచ్చారు. అదేవిధంగా కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో 12 వార్డులుగా గెజిట్ సవరించినట్లు చెప్పారు. ఇప్పటికే రాజకీయ పార్టీలకు ఎలక్ట్రోల్ రోల్స్ పంపిణీ చేశామని, అందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే సూచించాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల గురించి మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బూతు స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని, మ్యాపింగ్ చేయడంలో సహకరించాలని సూచించారు. అదేవిధంగా తమ పార్టీ నుంచి పోటీ చేసేవారి పేర్లు సంబంధిత ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో ముందుగానే సరిచూసుకోవాలని సూచించారు. జిల్లాలో 15 మండలాలు, 268 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, 133 ఎంపీటీసీ స్థానాలు, 15 జడ్పిటిసి స్థానాలు ఉన్నాయని చెప్పారు. జిల్లాలో మొత్తం 2436 వార్డులు ఉన్నాయని, మొత్తం 3,86,621 ఓటర్లు ఉండగా 1,92,465 పురుషులు, 1,94,152 స్త్రీలు, నలుగురు ఇతరులు ఉన్నట్లు ఓటరు జాబితా వివరాలు వెల్లడించారు.

ఆర్వోలు, ఏఆర్వోలను గుర్తించాలి..

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆర్వోలు, ఏఆర్వోలు గుర్తించి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అనంతరం కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. ఎన్నికల కోసం ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, వివిధ బృందాలకు సంబంధించిన సిబ్బంది జాబితాను తయారు చేయాలన్నారు. ఆర్వోలు, ఏఆర్వోలను గుర్తించి వారికి ట్రైనింగ్ ఇవ్వాలని చెప్పారు. అనంతరం ప్రిసైడింగ్ అధికారులకు కూడా శిక్షణ ఇవ్వవలసి ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, డీపీఓ సురేష్, డీఆర్డీఓ ఉమాదేవి, ఏవో భానుప్రకాష్, తహసిల్దార్లు కిషన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నుంచి రాజేంద్రప్రసాద్, బీఆర్ఎస్ నుంచి గట్టు యాదవ్, జమిల్, బీజేపీ నుంచి కుమారస్వామి, సీపీఐ(ఎం) నుంచి పుట్ట ఆంజనేయులు, ఎంఐఎం నుంచి రహీం తదితరులు పాల్గొన్నారు.

పటిష్టమైన భద్రతతో ఈవీఎంల గోదాం : కలెక్టర్

జిల్లాలోని ఈవీఎంల గోదాము పటిష్టమైన భద్రత నడుమ ఉందని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఈవీఎం గోదాము నెలవారీ తనిఖీలో భాగంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని ఈవీఎంల గోదాము పోలీసుల పర్యవేక్షణలో నిరంతర నిఘాలో ఉందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోదాం దగ్గర నిత్యం విధులు నిర్వహిస్తున్న పోలీసుల వివరాలు అడిగి రిజిస్టరును పరిశీలించారు. గోదాము వద్ద సీసీ కెమెరాలతో పర్యవేక్షణ గురించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఇందిరమ్మ మోడల్ ఇల్లు పరిశీలన..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయాలని సూచించిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పి సీఈవో యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జడ్పీ డిప్యూటీ సీఈఓ రామమహేశ్వర్, హౌసింగ్ డిఇ విటోబా, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

ప్రభుత్వం దృష్టికి వేరుశనగ రైతుల ఇబ్బందులు

వనపర్తి : జిల్లాలో వేరుశనగ రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చెప్పారు. బుధవారం చిట్యాల సమీపంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డును కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మార్కెట్ యార్డుకు నిత్యం ఎంతమంది రైతులు వేరుశనగ పంటను తీసుకొస్తున్నారు. వారికి ఏ విధమైన ధర లభిస్తుందని మార్కెటింగ్ అధికారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ వేరుశనగ అమ్మకంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగారు. రైతులు బదులిస్తూ వాతావరణం అనుకూలించక ఈ ఏడాది వేరుశనగ నాణ్యత లోపించిందని బదులిచారు. అంతేకాకుండా తమకు మంచి ధర దక్కడం లేదని, తమ పంటకు మంచి ధర కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గత ఏడాది వనపర్తి మార్కెట్ యార్డులో వేరుశనగకు మంచి ధర లభించిందని, అదే మాదిరి ఈ ఏడాది కూడా మంచి ధరకు కొనుగోలు చేస్తే తమకు మేలు జరుగుతుందని రైతులు కలెక్టర్ కు విన్నవించారు. కలెక్టర్ స్పందిస్తూ వేరుశనగ రైతుల ఇబ్బందులను, వారికి మంచి ధర కల్పించే అంశంపై ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, ఇతర అధికారులు, రైతులు, ట్రేడర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

'సోమ, గురువారాల్లో రెవెన్యూ మేళా'

నవతెలంగాణ-వనపర్తి

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, రివిజన్ పిటిషన్స్ సహా ఇతర సమస్యల పరిష్కారానికి సోమ, గురువారాల్లో రెవెన్యూ మేళా నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెవెన్యూ మేళా ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, ఇతర సమస్యలకు పరిష్కారం పొందవచ్చని చెప్పారు. ఈ మేళా ద్వారా ప్రజలు ఎవరైనా రివిజన్ పిటిషన్స్ ఉంటే కూడా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ప్రాపర్టీ పేరు మార్పు గాని, మ్యూటేషన్ సేవలు గాని, ఇంటి నంబర్ కేటాయింపు లేదా మార్పు వంటి మొదలైన సేవలు పొందవచ్చని విజ్ఞప్తి చేశారు. సోమ గురువారాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మున్సిపాలిటీ కార్యాలయాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇందుకోసం మున్సిపల్ కమిషనర్లు సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఏఆర్ కానిస్టేబుల్ సస్పెన్షన్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా సాయిదళ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ డి.రవికుమార్‌పై ఒకేరోజు మూడు క్రిమినల్ కేసులు నమోదు అయినందున జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సస్పెండ్ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. క్రమశిక్షణకు మారుపేరు కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తూ మూడు క్రిమినల్ కేసులలో పాల్గొనడం ద్వారా ఈ కేసును కొత్తకోట సిఐని విచారణ అధికారిగా నియమించి, తుది నివేదికను ఎస్పీకి అందజేశారు కొత్తకోట సిఐ నివేదిక ఆధారంగా పోలీసు క్రమశిక్షణ చర్యలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు విచారణలో వెల్లడైనందున విధుల నుంచి రవికుమార్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. పోలీస్ శాఖలు విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా దుష్ప్రవర్తనలతో వ్యవహరిస్తే అలాంటి వారిపై శాఖా పరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

క్రీడాకారులకు సన్మానం

నవతెలంగాణ-పెబ్బేరు

గత రెండు రోజుల క్రితం ఉత్తరప్రదేశ్లో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో ఛాంపియన్స్‌గా నిలిచినందుకు తెలంగాణ జట్టులోని క్రికెట్ ప్లేయర్స్‌కు, శంకర్ క్రికెట్ ఆకడామీ కోచ్ కమలాకర్‌కు, క్రీడాకారులను గౌరవ ప్రదంగా సన్మానించినట్లు అంబేద్కర్ మాజీ అధ్యక్షులు గంధం ఉత్తమ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో యువజన సంఘం వారు కాలనీవాసులు పాల్గొన్నారు.

'మందకృష్ణ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ'

మదనాపురం : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధికారత జరిగిందని ఎమ్మార్పీఎస్ మాజీ మండల కన్వీనర్ మ్యాతర్ల జగదీష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను మూడు గ్రూపులుగా విభజించి ఉప కులాల బిల్లుకు ఆమోదం తెలిపిన సందర్భంగా మదనాపురం మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు చేపట్టారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, నాయకుల కృష్ణవర్ధన్ రెడ్డి, మహదేవన్ గౌడ్, రామచంద్రయ్య, ఆవుల రాఘవేంద్ర, సత్య శీలా రెడ్డి, వేమన్న సాయిబాబా, రామకృష్ణ, మహేష్ కుమార్, శ్రీధర్ రెడ్డి, బాలస్వామి, ఉప్పరి వెంకటన్న, తోకల రవి, ఖాజారాం, రాజు, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

10న జాతీయ నులిపురుగుల దినోత్సవం

వీపనగండ్ల : ఉమ్మడి మండలంలో ఈ నెల 10న జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ అన్నారు. వీప నగండ్ల, చిన్నం బావి మండల కేంద్రాల్లో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు, వైద్య సిబ్బందికి అంగన్వాడీ కార్యకర్తలకు 10న నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణను విజయవంతం చేయాలని కోరుతూ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఒక సంవత్సరం నుంచి 19ఏళ్ల పిల్లలకు పదవ తేదీన ప్రతి ఒక్కరు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని కోరారు. కార్యక్రమంలో చిన్నంబాయి ఎంఈఓ గణేష్, వీపనగండ్ల ఎంఈఓ నరసింహ, ఆయా పాఠశాల ఉపాధ్యా యులు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబానికి మాజీ జడ్పీటీసీ పరామర్శ

మదనపురం : మండలంలోని అజ్జకొల్లు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఉప్పుగంటి నాగన్న బుధవారం నాడు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం మృతుడు నాగన్న కుమారుడు చంద్రన్నకు ధైర్యానిచ్చి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- జూనియర్ సివిల్ జడ్జి వై జానకి



నవతెలంగాణ-వనపర్తి

న్యాయస్థానాలలో కక్షిదారులకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వనపర్తి, ఆధ్వర్యంలో ఇస్తున్న ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని వనపర్తి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వై. జానకీ అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలల న్యాయస్థానం బాలల సంక్షేమ సమితి కార్యాలయంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వనపర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కక్షిదారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పేదలు మహిళలు, పిల్లలు, వృద్ధులు విపత్తులో ఉన్న బాధితులు మూడు లక్షల రూపాయలు సంవత్సర ఆదాయం ఉన్నవారికి ఉచిత న్యాయ సేవలు అమలవుతున్నాయని వివరించారు. ఉచిత న్యాయ సేవలు పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ ఆదాలత్ సేవలకు టోల్ ఫ్రీ నెంబర్ 15100ని సంప్రదించాలని, ఉచిత న్యాయ సేవలతో కక్షిదారులకు ఆర్థిక ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ రాజేష్, డి.కృష్ణయ్య సఖి కేంద్ర లీగల్ కౌన్సిల్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్- రాంబాబు, బాలల సంక్షేమ సమితి సభ్యులు, పారా లీగల్ వాలంటీర్లు శ్రీనివాస్ రెడ్డి, మధు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్లు విజ్ఞాన కేంద్రాలు

- జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని

నవతెలంగాణ వనపర్తి



సైన్స్ ఫెయిర్లు విద్యార్థులలో ఉన్న సృజనాత్మక శక్తిని బయటకు తీసే విజ్ఞాన కేంద్రాలని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ లో మూడు రోజుల పాటు జరిగిన సైన్స్ ఫేర్ వేడుకలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఈ మూడు రోజుల పాటు ఎంతో మంది విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, ప్రముఖులు సైన్స్ ఫెర్ కు హాజరై విద్యార్థులను అభినందించి ప్రశంసల వర్షం కురిపించారు. చివరి రోజు వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ప్రయోగాలను వీక్షించారు. విద్యార్థుల మెడికల్ క్యాంపును సందర్శించి విద్యార్థులందరిని అభినందించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం డీ.ఈ.వో మాట్లాడుతూ ఎంతో మంది శాస్త్రవేత్తల కృషి వల్లే ఈరోజు మనం విద్యా, వైద్యరంగం, శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధిని సాధిస్తున్నామని శాస్త్రవేత్తల కృషిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అబ్దుల్ ముబిన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య : ఎంఈఓ



నవతెలంగాణ-వీపనగండ్ల

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య బోధించడం జరుగుతుందని ఎంఈఓ నరసింహ అన్నారు మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆర్.మౌలాలి, ఎంపీటీసీల ఫోరం సంగం జిల్లా మాజీ మాజీ అధ్యక్షులు డాక్టర్ ఇంద్ర కంటి వెంకటేష్ సహకారంతో విద్యార్థులకు బూట్లు వితరణ చేశారు. పాఠశాల అభివృద్ధి గ్రామస్తులు పల్ల వేణుమాధవ్ మోహన్ కుమార్ సాయం చేశారు బుధవారం ఎంఈఓ నరసింహ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు షు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా దుస్తులు ఉచితంగా దుస్తులు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యను బోధించడం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలలో సంఖ్య పెంచేందుకు గ్రామస్తుల సహకారం అందించాలని కోరారు. గ్రామస్తులు పాఠశాల అభివృద్ధి కోసం తోడ్పాటుకు సహకరించిన వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎం.కృష్ణయ్య ఉపాధ్యాయులు స్వామి, శ్రీనివాసులు, చెన్నా రాముడు విద్యార్థుల తల్లిదండ్రులు రాముడు సుధాకర్ గౌడ్ రాజశేఖర్ జయరాం పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ వితరణ..!

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ బాలుర, బాలికల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పెబ్బేరు రెండవ వార్డు మాజీ కౌన్సిలర్ మంద అక్కమ్మ తన మనవరాలు అనన్య కృష్ణ పుట్టినరోజు వేడుకలను పాఠశాలల్లో జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సెక్టోరియల్ అధికారి యుగంధర్, ఎంఈఓ జయరాములు, ప్రధానోపాధ్యాయులు ఏ. విష్ణువర్ధన్ రావు, విజయలక్ష్మీ చేతుల మీదుగాప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సామాజిక కార్యకర్త అక్కమ్మ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, చదువు పట్ల ఆసక్తితో ప్యాడ్స్ వితరణ ప్రకటించడం హర్షనీయం అని అన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో చక్కని ప్రతిభ కనబరచాలని కోరారు. కాగా ఈ సందర్భంగా రోడ్ల భద్రత వారోత్సవాల స్లోగన్స్ తో కూడిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి. పంపిన కరపత్రాలను విద్యార్థులతో ప్రమాణం చేయించి అందజేశారు. సమావేశంలో ఉపాధ్యాయులు శ్రీవిద్య, సుదర్శన్, రంగారెడ్డి, నరసింహ గౌడ్, డి.కృష్ణయ్య, మన్నెమ్మ,బీసన్న, ఇంద్రారావు,జయ, విద్యార్థులు పాల్గొన్నారు.

10న చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

వీపనగండ్ల : వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో ఈనెల 10న నిర్వహించే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షులు ప్రభు స్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం 300 రూపాయల నుంచి 5000 వరకు కనీస పింఛన్ వాటా పెంచాలన్నారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డ్ ఇచ్చి 200 రోజుల పని దినాలు కల్పించాలన్నారు. సంక్షేమానికి ఐదుశాతం నిధులు కేటాయించాలని, వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 10న నిర్వహించనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జిల్లాలోని వికలాంగులందరూ ధర్నా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కార్మికులకు వేతనాలు చెల్లించాలని ధర్నా

నవతెలంగాణ-ఆత్మకూరు

ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆత్మకూర్ ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న 14 మంది కాంట్రాక్టు వర్కర్స్‌కు 9 నెలలు జీతాలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ డబ్బుల జమను, ఈఎస్ఐ హెల్త్ కార్డును వారి కుటుంబ వివరాలను సేకరించి కార్డ్స్ ఇవ్వాలని, అలాగే ప్రభుత్వ ఆస్పత్రి నుంచి గుర్తింపు కార్డు ఇవ్వాలని ఆత్మకూరు ఆస్పత్రిలో పనిచేస్తున్న వర్కర్స్ అందరూ జీతాలు ఇచ్చేదాకా ధర్నాను కొనసాగిస్తామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు టి.శ్రీహరి డీఎంహెచ్ఓ, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని అధికారులు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సంఘం నాయకురాలు బాలరాజు, పార్వతమ్మ, నాగమ్మ, శైలజ, టీ.బాలకిష్టమ్మ, ఏ.బాలకృష్ణమ్మ, మణెమ్మ పాల్గొన్నారు.

'బీసీల జనాభా లెక్కను పునః సమీక్షించాలి'

నవతెలంగాణ-వనపర్తి

ప్రభుత్వం సేకరించిన బీసీ జనాభా లెక్కలపై పార్టీలు, ప్రజా సంఘాల అనుమానాల దృష్ట్యా పున సమీక్షించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి జే.రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం వనపర్తి ఆఫీసులో సీపీఐ వనపర్తి పట్టణ కమిటీ సమావేశంలో మాట్లాడారు. సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా ఒక కోటి 85 లక్షలు ఉండగా, 2024లో కాంగ్రెస్ ప్రభుత్వ సర్వేలో కోటి అరవై నాలుగు లక్షలు గా తేలిందన్నారు. బీసీ జనాభా 21 లక్షలు తగ్గినట్లు తేలిందన్నారు. 10 ఏళ్లలో జనసంఖ్య పెరిగాలే తప్ప తగ్గే అవకాశం లేదన్నారు. అంతేగాక హైదరాబాద్, మరికొన్ని ప్రాంతాల్లో 50శాతం మంది సర్వే సిబ్బందికి సమాచారం ఇవ్వలేదని చెబుతున్నారన్నారు. వారి లెక్కలను కూడా సేకరించాలన్నారు. ప్రస్తుతం సేకరించిన జనాభా ప్రకారం బీసీలకు అభివృద్ధి నిధులు కేటాయిస్తే, తప్పు లెక్కల వల్ల బీసీలకు నష్టం జరుగుతుందన్నారు. వారం రోజుల్లో రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీపీఐ నాయకులు గోపాలకృష్ణ, చిన్న కుర్మయ్య, శాంతన్న పాల్గొన్నారు.

మాజీ సర్పంచులను అరెస్టు చేయడం తగదు



నవతెలంగాణ-పానగల్

పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం రోజు చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమానికి వెళుతున్న మాజీ సర్పంచ్ లను పోలీసులు అరెస్టు చేయడం తగదని మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి అన్నారు. పానగల్ మండల గ్రామాల మాజీ సర్పంచ్లను పోలీసులు హైదరాబాద్‌కు వెళ్లకుండా ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించడం కారణమన్నారు. దీంతో పోలీస్ స్టేషన్ ముందు మాజీ సర్పంచులు నిసన కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాలలో గత ప్రభుత్వం లో పనులు చేసిన మాజీ సర్పంచులు ఒక్కొక్క గ్రామం నుంచి పది నుంచి వరకు బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు. అప్పులు చేసి పనులు చేస్తే ప్రభుత్వం డబ్బులు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో బిల్లులన్నీ చెల్లించాలని లేకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు బాలస్వామి, నాగరాజు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థులకు అస్వస్థత

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు బుధవారం ఉదయం అస్వస్థకు గురైనారు. దీంతో కేజీబీవీ ఉపాధ్యాయులు మమత ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి వచ్చి చికిత్స చేయించారు. విద్యార్థులను బీజేవైఎం ఏబీవీపీ కార్యకర్తలు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కేజీబీవీ గురుకులాల్లో దాన్యమైన భోజనం అందిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అశోక్ భూపాల్, మనోహర్ గౌడ్, సాయికుమార్, ఉదయ్ అశోక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల తనిఖీ



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్య ఆకాశవీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రాక్టికల్స్‌ను పరిశీలించారు. ప్రిన్సిపాల్ గదులు రికార్డులో పరిశీలించారు. ఈ సందర్భంగా అస్వస్థకు గురైన ఇంటర్ విద్యార్థిని ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భాగ్యవర్ధన్ రెడ్డి, లెక్చరర్ విశ్వేశ్వర్, జమ్మన్న, సునీల్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాకునుని గోపాల్‌కి ఘన నివాళులు

వీపనగండ్ల : చిన్నంబాయి మండల కేంద్ర కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికురాలు భర్త కాకునుని గోపాల్ అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆయన మృతదేహానికి మాజీ జడ్పీటీసీ కేశిరెడ్డి వెంకటరమణ, చిన్నారెడ్డి, కొప్పునూరు డైరెక్టర్ దేగ శేకర్ యాదవ్ బీఆర్ఎస్ నాయకులు మల్లేష్ వంశీ, బిచ్చన్న, చంద్రు నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సాయం అందజేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వీపనగండ్ల : చిన్నంబాయి మండల కేంద్రానికి చెందిన కాకునూరి గోపాల్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేఖర్ యాదవ్, మృతుడి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి లేచి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా కాలనీవాసులు పానుగంటి నరసింహ, బాల వెంకటి, చిరంజీవి పలువురు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి తమ వంతు ఆర్థిక సాయం అందజేశారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
గురువారం | ఫిబ్రవరి 06, 2025 | www.navatelangana.com

ప్రభుత్వ పాఠశాలను తనిఖీ

నవతెలంగాణ-వంగూరు

మండల కేంద్రంలో ఉన్న బాలికల ప్రభుత్వ పాఠశాలను బుధవారం డీఈవో రమేష్ కుమార్ పాఠశాలలను ఆకస్మికంగ సందర్శించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతాయుతంగా ఉపాధ్యాయ బృందం సమయపాలన పాటించి మెరుగైన విద్యను అందించాలని సూచించారు. అదే విధంగా మధ్యాహ్న భోజనం విషయంలో మెను ప్రకారం నాణ్యమైన భోజనాని అందించాలన్నారు. విద్యార్థుల యొక్క సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పదో తరగతి మంచి ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం మండలంలోని డిండి, చింతపల్లి పాఠశాల, నిజాంబాద్ పాఠశాలలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

బాధితుని మాజీ ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన బోయ బాల లక్ష్మయ్య మంగళవారం రాత్రి 2గంటలకు అనుకోకుండా శ్వాస పీల్చుకోవడం ఇబ్బంది పడడంతో కుటుంబ సభ్యులు వెంటనే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. గ్రామ మాజీ ఉపసర్పంచ్ మేకల మల్లేష్ విషయాన్ని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ తెలుపగా ఆయన వెంటనే స్పందించి బుధవారం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి బాధితులని పరామర్శించారు. ఆయన వెంట మాజీ సింగిల్ విండో చైర్మన్ బాలస్వామి, మాజీ వార్డ్ మెంబర్ రాముడు, బల్లె ఈశ్వరయ్య, ఒట్టె శేఖర్, తదితరులు ఉన్నారు.

రథసప్తమిలో తిప్పర్తి నరసింహారెడ్డి

నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో రథసప్తమి సందర్భంగా బుధవారం శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలకు విచ్చేసిన కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు తిప్పర్తి నర్సింహ రెడ్డిని గ్రామ నాయకులు శాలువాతో సన్మానించారు. అనంతరం స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచు వేణుగోపాల్ రెడ్డి, లింగమయ్య యాదవ్, బూషిరాజ్ మల్లయ్య, గుద్దటి బాలరాజు, గణేష్, నాగిరెడ్డి, వంగ ప్రదీప్ రెడ్డి, వెంకటేష్, హర్ష, రాజేందర్ రెడ్డి దుమ్మడ్, అచ్చుట్, కిట్టు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'యువత విద్యతోపాటు.. క్రీడా రంగాల్లో రాణించాలి'

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొల్లాపూర్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో సింగిల్ విండో డైరెక్టర్ పసుపుల నర్సింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ కొల్లాపూర్ మండల అధ్యక్షులు బింగి మహేష్ యాదవ్ పాల్గొని టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్ క్రీడా, విద్యారంగాల్లో యువతను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. వారికి ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

'కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలను మోసం చేసేంది'

నవతెలంగాణ-తాడూర్

కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలను మరోసారి మోసం చేసిందని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గడ్డం విజయ్, ఎర్రోళ్ల రాజు, భీమయ్యలు విమర్శించారు. జనాభా దామాషా ప్రకారం దక్కవలసిన 11శాతం రిజర్వేషన్ 9శాతం తగ్గించి మోసం చేసింది. మాలలకు మాత్రం పెంచిందని ఆవేద వ్యక్తం చేశారు. దామాషా ప్రకారం న్యాయపరమైన వర్గీకరణ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల వసతిగృహంలో హెడ్ కుక్‌గా, అసిస్టెంట్ కుక్‌గా ఉద్యోగాలు చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి చంద్రుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెడ్ కుక్‌గా పనిచేయుటకు 10వ తరగతి పాస్, అసిస్టెంట్ కుక్‌గా పనిచేయుటకు 7వ తరగతి పాస్ అయి ఉండాలని తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు ఫారంలను వసతి గృహంలోని కేర్ టేకర్ ఫిబ్రవరి 6వ తేదీ నుంచి 8వ తేదీ సాయంత్రం 5గంటల వరకు అందజేయాలని పేర్కొన్నారు.

లక్ష డప్పులు.. వేల గొంతుకల ప్రదర్శన వాయిదా

నవతెలంగాణ-తాడూర్

ఫిబ్రవరి 7న చేపట్టాల్సిన లక్షల డప్పులు.. వేల గొంతుకలు సాంస్కృతిక మహాప్రదర్శనను వాయిదా వేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ప్రకటించారని జాతీయ కార్యదర్శి కోళ్ల శివ అన్నారు. ఈ విషయాన్ని మాదిగ, ఉప కులాల ప్రజలు గమనించాలని, ఎస్సీ వర్గీకరణకు శాసనసభ ఆమోదం చేసిన నేపథ్యంతో దానిలో జరిగిన లోపాలను సవరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళల్సిన అవసరం ఉన్నదనే విషయాన్ని అర్థం చేసుకోవాలన్నారు. ఇప్పటికే వాహనాలు బుక్ చేసుకున్న మాదిగ, ఉప కులాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తర్వాతి కార్యక్రమం తేదీని అధినేత ప్రకటిస్తారని ఆయన తెలిపారు.

'విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి'

నవతెలంగాణ-తెలకపల్లి

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని అత్యుత్తమ ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఎదగాలని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైపాల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ ఎత్తపు శృతి విష్ణు తమ సొంత ఖర్చుతో 5వ తరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్ష మెటీరియల్ పంపిణీ చేశారు. దాత మాజీ సర్పంచ్ ఎత్తపు శృతి విష్ణుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ - ఊరుకొండ

మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జమ్ముల లక్ష్మీనారాయణ కుమారుడు జమ్ముల మహేష్(35) వారం రోజుల క్రితం హార్ట్ ఎటాక్‌తో మృతి చెందారు. యువజన కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ గోవిందు శ్రీనివాసు యాదవ్ ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జననేత, డైనమిక్ లీడర్ జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షన సహాయం కింద రూ.5వేల ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివరాణి హరీష్, గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివానందు, జనరల్ సెక్రటరీ ఓర్స్ ఆంజనేయులు, కృష్ణయ్య గౌడ్, శ్రీనివాస్, పరమేష్, కృష్ణ, పత్లవత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాస్మా ఆధ్వర్యంలో మోటివేషన్ క్లాస్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

కొల్లాపూర్ ట్రాస్మా ఆధ్వర్యంలో ఎస్ఎం గార్డెన్స్‌లో పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు ట్రాస్మా ప్రైవేట్ స్కూళ్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కొల్లాపూర్ ట్రాస్మ అధ్యక్షులు బొగ్గులపల్లి రఘుపతి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర తస్మా అధ్యక్షులు సాదుల మధుసూదన్, జనరల్ సెక్రెటరీ రమేష్ రావు, ట్రెజరర్ రాఘవేందర్ రెడ్డి, జిల్లా ట్రస్మా అధ్యక్షులు వల్లభనేని శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ హల రాజు, ట్రెజరర్ వెంకటేష్ హాజరయ్యారు. ప్రముఖ సైకాలజిస్ట్ సుధీర్ సాంద్ర విద్యార్థులకు మోటివేషన్ ఇచ్చారు. విద్యతోపాటు సమాజంలో ఎలా నడుచుకోవాలని అంశాల మీద విద్యార్థులకు అవగాహన ఆయన కల్పించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ ట్రస్మా అధ్యక్షులు రఘుపతి రెడ్డి, గౌరవ అధ్యక్షులు రామానుజం, జనరల్ సెక్రటరీ నయం, ట్రెజరర్ శివకుమార్, ప్రహ్లాద్ భగవాన్ గౌడ్, శ్రీధర్ గౌడ్ తదితర ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్య వైద్యం ఉపాధి హక్కులకై ఉద్యమిద్దాం

- డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ మధు
- డీవైఎఫ్ఐ -2025 క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-బిజినేపల్లి

దేశంలో విద్య వైద్యం ఉపాధి హక్కులకై యువత ఉద్యమించాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ మధు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో డీవైఎఫ్ఐ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ యువకులకు ఉద్యోగల కొరకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పోరాడుతూ నిత్యం జనంలో ఉంటూ యువతను మంచిదారిలో నడిపిస్తూ అనేక పోరాటాలు ఉద్యమాలు చేస్తుందని ఆయన తెలిపారు. డీవైఎఫ్ఐ, 1980 పంజాబ్ రాష్ట్రంలో లుధియానా నగరంలో నవంబర్ 1, 2, 3 తేదీలలో డీవైఎఫ్ఐ ఆవిర్భవించిందన్నారు. విద్య వైద్యం ఉపాధి ఉద్యోగం కొరకు పోరాటాలు చేస్తూ ముందుంటుంది. అంతేకాదు యువకుల్లో క్రీడా సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను ప్రోత్సహిస్తుందని అన్నారు. యువత డివైఎఫ్ఐ యువజన సంఘంలో చేరి హక్కులకై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు చంద్రశేఖర్, మండల నాయకులు ఎండి.మహిమూద్, కుర్మయ్య, వెంకటేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

పేదరికాన్ని కాదు.. పేదల్ని నిర్మూలించే బడ్జెట్

- వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు జల్లాపురం సురేందర్



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

పేదరికాన్ని కాదు.. పేదల్ని నిర్మూలించే బడ్జెట్ అని వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు జల్లాపురం సురేందర్ అన్నారు. కొల్లాపూర్ మండలం ఎర్రగట్టు బొల్లారంలో వ్యవసాయ కార్మిక సంఘం పది మందితో నూతన కమిటీ ఎన్నిక, ఈ కమిటీ సమావేశం మహేష్ అధ్యక్షతన జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి చంటి, ఉపాధ్యక్షులు భగవాన్, సహాయ కార్యదర్శి వెంకటనర్సు, సభ్యులు శ్రీరాములు, సురేష్, మంగ్యానాయక్, శంకర్, సుధాకర్, శివ ఈ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం కొల్లాపూర్ మండల ఉపాధ్యక్షులు జల్లాపురం సురేందర్ హాజరయ్యారు. అనంతరం కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంబానీ, అదానీ, కార్పొరేట్ల కోసమే అన్నట్టుగా ఉందని దుయ్యబట్టారు. అదేవిధంగా గతంతో పోల్చుకుంటే మన బడ్జెట్ సైజు ఐదు శాతం పెరిగింది. కాగా ప్రతి పద్దుకూ ఐదు శాతం కేటాయింపులు పెరిగితే.. పోయినసారి కేటాయింపులతో సమానంగా ఉంటుందన్నారు. ఉత్పత్తి వర్గాలైన గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, వ్యవసాయ కార్మికులు, పట్టణ ప్రాంతాల్లోని అసంఘటిత కార్మికులు, సామాజికంగా దళితులు, గిరిజనులు, మైనార్టీలు, ఓబీసీలు, మహిళలకు కేటాయింపు ఎలా ఉందనేది చూడాలన్నారు. వారిని అడ్రెస్ చేయకుండా ఎన్ని కేటాయింపులు చేసినా నిరుపయోగమేనని ఎద్దేవ చేశారు. ఎంత గొప్ప పదాలు ఉపయోగించినా ప్రయోజనం లేదన్నారు. అలాగే ఉపాధి హామీకి గత బడ్జెట్‌లో రూ.86 వేల కోట్లు ఇచ్చారు. సవరించిన దాంట్లో 86 వేల కోట్లే. ఇప్పుడు కూడా 86 వేల కోట్ల రూపాయలే. ఐదు శాతం పెంచాలంటే సుమారు రూ.90 వేల కోట్లు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ చట్టానికి కనీసం రూ.2.5 లక్షల కోట్లు కేటాయిస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు తగ్గుతాయన్నారు. అదేవిధంగా కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. మోడీ దృష్టిలో ఉపాధి అంటే అంబానీ, అదానీ లాంటి బడా కార్పొరేట్లకు ఉపాధి కల్పిం చడమేనన్నారు. అదేవిధంగా పేదరికాన్ని నిర్మూలించాలంటే ఆహార భద్రతకు ఎక్కువ నిధులు కేటాయించాలన్నారు. ఈ బడ్జెట్ పేదరికాన్ని కాదు.. పేదల్ని నిర్మూలించే బడ్జెట్ అన్నారు.

పేదల బడ్జెట్ కాదు.. పెద్దల బడ్జెట్

- సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి అజ్జపాగ సురేష్



తాడూర్ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల బడ్జెట్ కాదని ఇది పెద్దల బడ్జెట్ అని సీపీఐ(ఎం) బొందలపల్లి శాఖ కార్యదర్శి అజ్జపాగ సురేష్ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని బొందలపల్లి గ్రామంలో 2025-26 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడా కార్పొరేట్‌ల ప్రయోజనాలను కాపాడే బడ్జెట్‌గా ఉందన్నారు. సామాన్య ప్రజలకు నేరుగా లబ్ధి కల్పించేందుకు ఎటువంటి ప్రసంగమూ, పథకం లేదు. వేతన జీవులను పెద్దఎత్తున సంతృప్తి పరుస్తామని చెప్పి ముష్టి వేసినట్లు ఊరట కల్పించారు. పేద ప్రజల బడ్జెట్ అని ప్రధాని మోడీ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా వున్నది. బడ్జెట్ ప్రజా వ్యతిరేకంగా వున్నదన్నారు. రాష్ట్రంలో ఇద్దరు బీజేపీ మంత్రులు, 8మంది పార్లమెంట్ సభ్యులు వున్నప్పటికీ రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టలేకపోయారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ మాచర్ల గద్వాల లైన్ చర్చ కూడా రాలేదన్నారు. విద్య, వైద్య రంగాలకు చాలా స్వల్పంగా కేటాయింపులు 3శాతానికి లోపే కేటాయింపులు వున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టేన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని దీనిని సవరణ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సుభాష్, సుల్తాన్, మహేష్, బంగారయ్య, శేఖర్ ఉన్నారు.

బీసీ కుల గణన బూటకపు సర్వే

- బీసీ కులాల ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఎం.ఎ. గౌడ్

నవతెలంగాణ-అచ్చంపేట

రాష్ట్రంలో నిర్వహించిన బీసీ కులగనున సర్వే రిపోర్ట్ పూర్తిగా బూటకపు సర్వేగా అభివర్ణిస్తూనామని బీసీ కులాల ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఎంఎం గౌడ్ అన్నారు. బుధవారం అచ్చంపేటలో బీఎస్పీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టిన సమగ్ర సర్వేలో 2014లో 51శాతంగా ఉన్న బీసీల సంఖ్యను ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసిన సర్వేలు 46శాతానికి కుదించటం పట్ల దుర్మార్గమైన చర్యగా దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అగ్రకులాల సంఖ్యను రెట్టింపు చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీల, సంఖ్యను గణనీయంగా తగ్గించి చూపడం హేయమైన చర్య అన్నారు. తెలంగాణలో సమగ్రంగా చేయని సర్వే, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సర్వే చేస్తా అంటే నమ్మడం ఎలా అని ప్రశ్నించారు. మొత్తం బీసీల సంఖ్య గత పదేళ్ల నుంచి పెరగాలి కానీ తగ్గుతుందా అన్నారు. ఈ సంఖ్యను తగ్గించి రిజర్వేషన్లు కుదించి అగ్రకులాల సంఖ్య ఎక్కువగా చూయించి రిజర్వేషన్లను బీసీలకు రాకుండా చేసే కుట్ర దాగుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. ముఖ్యంగా హైదరాబాదులో సర్వే చేయలేదన్నారు. ఇది ప్రజా పాలన కాదని, రెడ్డి పాలనని, అగ్ర కులపాలన అని మొత్తం రెడ్లతో అసెంబ్లీ శాసనమండలి నిండిపోయిందని, బీసీలకు స్థానం లేదని విమర్శించారు. ప్రభుత్వ విడుదల చేసిన సర్వే రిపోర్టు కాపీలతో రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కులాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో తగలబెడతామని, తక్షణమే తిరిగి హైదరాబాద్‌తో సహా రీసర్వే చేయాలని, ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలిమినేటి శ్రీశైలం, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు పంబలి బాలసుబ్రమణ్యం, నాగయ్య, శ్రీరామ్ తదితరులు ఉన్నారు.

'పులే, అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలి'



నవతెలంగాణ-తాడూర్

పులే అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలని ఎస్సై గురుస్వామి, సింగిల్ విండో చైర్మన్ రామచంద్ర రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేవీపీఎస్-2025 క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలే, అంబేడ్కర్ వంటి మహనీయుల ఆశయాలను మార్గదర్శిగా ఉందని కేవీపీఎస్ క్యాలెండర్ ముద్రించబడుతుందన్నారు. మహనీయుల చిత్రపటాలు వారి విలువైన నినాదాలతో నేటితరం స్ఫూర్తి పొందే విధంగా క్యాలెండర్ ముద్రించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న మాట్లాడుతూ కేవీపీఎస్ అట్టడుగు వర్గాల ఐక్యత కోసం కృషి చేస్తుందన్నారు. సామాజిక న్యాయాన్ని సమాజానికి పంచడం మనుస్మృతి ఆధిపత్య బావజాలంపై ప్రతిఘటన ఉద్యమాలు జరగాలన్నారు. క్యాలెండర్ ముద్రణపై పలువురు ప్రశంసలు చెప్పా రన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల నాయకులు ఇనుపతుల వెంకట స్వామి, దాసరి శంకర్, అంతటి చంద్రయ్య, అంతటి మన్యం, రాములు, కృష్ణచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మైనర్లు స్కూల్లోకి వాహనాలు తీసుకెళ్లొద్దు : సీఐ



నవతెలంగాణ-కల్వకుర్తి

మైనర్లు వాహనాలను పాఠశాలలలోకి ఎట్టి పరిస్థితుల్లో తీసుకెళ్లద్దని సీఐ నాగార్జున సూచించారు. వచ్చి రాని డ్రైవింగ్‌తో మైనర్ విద్యార్థులు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా పట్టణంలోని పలు పాఠశాలలో విద్యార్థులకు మైనార్లు వాహనాలు పాఠశాలలోకి తీసుకెళ్లొద్దు. ప్రమాదలకు బాధ్యులు కావొద్దని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ పట్టణంలోని పలు పాఠశాలలో 8, 9, 10వ తరగతి విద్యార్థులు సైకిళ్లకు బదులుగా ద్విచక్ర వాహనాలు పాఠశాలలకు తీసుకెళ్లి మైనార్లుగా అతివేగంగా ప్రయాణాలు చేసి ప్రమాదాలకు గురయ్యే అవకాశముంన్నారు. అలాగే తల్లిదండ్రులు దయచేసి పిల్లలకు వాహనమిచ్చి పాఠశాలలకు పంపరాదని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో సీఐ చేతులమీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. సీఐ మాట్లాడుతూ మైనార్లు పాఠశాలకు వాహనాలు తీసుకెళ్తే వారిపై శిక్షలు విధించడం జరుగుతుంది. తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించాలని ప్రమాదాల వలన బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా బృందం సభ్యులు లక్ష్మి నరసింహ, అజయ్, ప్రవీణ్, సాయి, సేవా బృందం గౌరవ అధ్యక్షులు దుర్గా ప్రసాద్, రవిగౌడ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుంతల రోడ్లకు మరమ్మత్తులు..

నవతెలంగాణ-వెల్దండ



మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలోని హనుమాన్ దేవాలయం నుంచి చెరువు వైపు వెళ్ళే రోడ్డు మార్గంలో గుంతలు మారడంతో గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన గ్రామ యువ నాయకులు ముక్తాల రమేష్ బుధవారం గుంతల రోడ్డుకు మరమ్మత్తులు చేయించారు. గుంతల రోడ్లతో ప్రధానంగా అటుగా వెళ్తున్న రైతులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు దృష్టికి తేగా సమస్య పరిష్కారానికి తనవంతుగా కృషి చేశారు. రెడీమిక్స్ వాహనంతో సొంత డబ్బులు వేచించి గుంతల రోడ్లకు అతుకులు వేశారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా రాబోయే రోజుల్లో పనులు చేస్తానని రమేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో బాలరాజు, రాజేష్ రెడ్డి, రమేష్ గౌడ్, శివరాజ్ గౌడ్, రమేష్ యాదవ్, కుప్పగండ్ల ఫిషరీస్ కమిటీ చైర్మన్ మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


నేటి నుంచి శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



పేదల తిరుపతిగా పేరుగాంచి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెల మాఘ మాసంలో దేవుని తిరుమలపురం గ్రామంలో వెలిసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు, జాతర జరపడం ఆనవాయితీగా వస్తుందని ఈ సంవత్సరం కూడా బ్రహ్మోత్సవాలు, జాతర జరపడానికి ఆలయ కమిటీ సభ్యులు దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. గురువారం నుంచి 14వ తేదీ వరకు 9 రోజుల పాటు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 11న ఉదయం 10గంటలకు భూదేవి, శ్రీదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం, 14న రాత్రి 8గంటలకు రథోత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం అభిషేకం అలంకరణ, సాయంత్రం అంకురార్పణ, 7న ధ్వజారోహణం, గజ వాహన సేవ, 8న శేష వాహన సేవ, 9న హనుమంతుని సేవ, 10న గరుడ వాహన సేవ, 11న కళ్యాణోత్సవం, 12న రథోత్సవం, 13న అశ్వవాహన సేవ, 14న పెద్ద మంగళహారతి, తీర్థ ప్రసాదాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఉత్సవాలకు అన్ని ఏర్పాటు పూర్తి..



శ్రీదేవి భూదేవి సమేతంగా వెలసిన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కు ఇబ్బందులు కలగ కుండా అన్ని ఏర్పాట్లను కల్పించాం.

– స్థానిక మాజీ సర్పంచ్ వి.సత్యం.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ-కల్వకుర్తి

మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులు బుధవారం పరిశీలించారు. మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు చంద్రకాంత్ రెడ్డి తదితరులు వార్డులు పర్యటించి పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో దాదాపు రూ.10కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాలునాయక్, నాయకులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి, నాని యాదవ్,కాలనీ వాసులున్నారు.

రేషన్ కార్డుల మంజూరిపై కార్యదర్శులకు అవగాహన



నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో రేషన్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికపై మండల పంచాయితీ కార్యదర్శిలకు బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కార్తీక్ కుమార్ అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఆయా గ్రామాలలో నూతనంగా పెళ్లి చేసుకొని రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు మొట్టమొదటగా భార్యాభర్తలిద్దరూ తమ తల్లిదండ్రుల రేషన్ కార్డులలో తమ పేర్లను ఆయా మండలాల తహసిల్దార్ కార్యాలయాలలో తొలగించుకున్నట్లయితేనే నూతన రేషన్ కార్డు మంజూరు చేయడం సాధ్యమవుతుందన్నారు. పాత రేషన్ కార్డులలో వారి పేర్లను తొలగించకపోతే నూతన రేషన్ కార్డు మంజూరు చేయలేమన్నారు. అలాగే వారి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు జిరాక్స్‌లను జత చేసి ఆయా గ్రామాలలో కార్యదర్శిలకు అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని ఎవరు ఇలాంటి అపోలు చెప్పిన ప్రజలు నమ్మొద్దని తాసిల్దార్ సూచించారు. కార్యదర్శులు విధిగా ఆధార్ కార్డులు సేకరించి వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, ఆ గ్రామ కార్యదర్శులు ఫయాజ్, గిరి, భాస్కర్ పాల్గొన్నారు.

వైభవంగా వెంకన్న రథోత్సవం

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని పాలెం అలువేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి రథోత్సవం (తేరు) మాఘ రథ సప్తమి మంగళవారం రాత్రి వైభవంగా ప్రారంభమై బుధవారం తెల్లవారు జామున కన్నుల పండుగగా ముగిసింది. ప్రతియేటా తేరోత్సవానికి ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే వేలాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మన సీసాని విష్ణుమూర్తి, ఈవో చిలుకూరు రంగారావులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అలయంలో సావసహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, వేద పండితులైన బ్రహ్మణులచే హోమాలు, స్వామివారికి ఉదయకాల పూజలు, నిత్యారాధన, పుణ్యాహవచనం వంటి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగింపుగా తీసుకెళ్ళి రథంలోకి చేర్చారు. అనంతరం తేరుకు ఆలయ చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి, ఈము చిలుకూరు రంగారావు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ జి.లావణ్య నాగరాజులతో ఆలయ ప్రధాన అర్చకులు కొరవి రామానుజచార్యులు ప్రత్యేక పూజలు చేయించి రథోత్సవాన్ని ప్రారంభించారు. రథానికి రెండు వైపుల భక్తులు గోవింద నామస్మరణతో ముందుకు వెనకకు లాగారు. తేరును భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగణం నుంచి గ్రామం లోని రచ్చకట్ల వరకు రథోత్సవాని అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా సాగించారు. రథోత్సవానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి స్వంత ఖర్చులతో ఉచిత అన్నదానం చేశారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాడి సురేందర్, కొంకలి మధు ఉపాధ్యాయురాలు సూర్యకళ, వకుల లుఅర్చకులు జయంత్, శుక్లా, చక్రపాణి ఆలయ కమిటి మాజీ సభ్యులు సొప్పరి బాలస్వామి, గంధం వెంకటేశ్వర్లు, గాడి సురేందర్, సిబ్బంది శివకుమార్, బాబయ్య వలంటీర్లు జగదీష్, కొంకలి మధు, కొంకలి లోకేష్ ఉన్నారు.



మతిస్థిమితం లేదని భార్యను ఇంటి నుంచి గెంటేసిన భర్త

నవతెలంగాణ-తాడూర్

భర్త భార్యపై మతిస్థిమితం లేదని నిందేసి ఆరు నెలల క్రితం ఇంటి నుంచి గెంటేసిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం ఇంద్రకల్ గ్రామంలో జరిగింది. ఇందుకు సంబంధించి బాధితురాలు, గ్రామస్తులు వివరాల ప్రకారం తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన బాదం మంజులకు ఇంద్రకల్ గ్రామానికి చెందిన బాదం బద్రీనాథ్‌తో వివాహం జరిగింది. పిల్లలు పుట్టినంత వరకు వివాహ బంధం బాగానే ఉన్నా. బద్రీనాథ్ తాగుడకు అలవాటు పడి భార్యను వద్దని గెంటేస్తున్నాడని మంజుల ఆరోపించింది. బాధం మంజుల గత కొంతకాలంగా ఇందిరాకల్ గ్రామంలోనే ఉంటూ గతంలో కొందరు ఆశ్రయం కల్పిస్తే జీవనం సాగిస్తూ వచ్చింది. అనేక పర్యాయాలు పెద్దల సమక్షంలో పోలీసుల సమక్షంలో భర్తకు నచ్చజెప్పిన ఖరాఖండిగా భార్యను ఇంటి నుంచి గెంటివేయడం, కొట్టడం వంటి చేష్టలు చేస్తున్నడంతో దిక్కుతోచని స్థితిలో గ్రామంలోని పీర్ల చావడిలో ఆశ్రయం పొందుతుంది. ఆశ్రయం కల్పించిన గ్రామ స్తుల ఇంటికి వెళ్లిన వారితో ఘర్షణకు దిగుతూ భార్యపై అక్రమ సంబంధాన్ని అంటగడుతూ ఆమెను వదిలించుకునేందుకు భర్త చేస్తున్న వేధింపులు అన్ని ఇన్ని కావు.. గ్రామమంతా బాధ్యత మహిళ మంజుల వైపు ఉన్న ఆమె భర్త బద్రీనాథ్ ఇబ్బందులు పెడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. ఇద్దరు పిల్లలున్న వారిని తన భర్త బలవంతంగా తనతోనే ఉంచుకుంటున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. అటు భర్త ప్రేమకు ఇటు పిల్లల మమకారానికి దూరమైన మంజుల ఆవేదనతో మీడియా ముందు గోడును వెళ్ళ బోసుకుంది. ఇద్దరు పిల్లలు ఒకరు ఆరో తరగతి మరొకరు ఏడో తరగతి చదువుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. తనకు ఎలాంటి మతిస్థిమితం కానీ, మానసిక స్థితి వంటి సమస్యలు లేవని మీడియా ముందు వాపోయింది. శిక్షించడానికి ఎన్నో చట్టాలు ఉన్నా అవి కొందరికి చుట్టా లుగా మారడం వల్లే మంజుల లాంటి మహిళలు న్యాయానికి దూరంగా ఉన్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పోలీసులు అధికారులు కల్పించుకొని మంజులకు న్యాయం చేయాలని గ్రామస్తులు, బాధిత మహిళ కోరుతున్నారు.



బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

ఆపరేషన్ స్మైల్ -11 కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లాలో 66 మంది బాలలకు విముక్తి బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన, వదిలి వేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణ షాప్‌లలో, మెకానిక్ షాపులలో, ఇటుక బట్టీలలో, హోటళ్లలో, వివిధ కంపనీలలో పనిచేస్తూ రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాల కార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హెూమ్ కు పంపించడం జరుగుతుందని, దానిలో భాగంగా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ XI కార్యక్రమం జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ విజయవంతం గా ముగిసిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందిని నియమించి టీం లు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని, ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్ -11 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించి 66 మంది బాల కార్మికులను పట్టుకోవడం జరిగిందని, అందులో 47 బాలురు, 19 మంది బాలికలను ఉన్నట్లు గుర్తిం చారు. అందులో 18 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన బాల కార్మికులు ఉన్నారు. మొత్తం 2 కేసులు నమోదు చేసి 13 మంది బాలలను కార్మికులుగా పెట్టుకున్న యజమానులకు 74 వేల రూ. జరిమాన విధించడం జరిగిందని, బాల కార్మికులుగా ఉన్న పిల్లలకు, తల్లిదండ్రులకు పాఠశాలలో చేర్పించే విధంగా కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఎవరైన బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైన పనిచేసిన, తప్పిపోయిన వదిలి వేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) వారికి డైల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాగ లరని ఎస్పీ తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు శాఖతో కలిసి ఆపరే షన్ స్మైల్ విజయ వంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

బ్యాంకులు, ఏటీఎంల వద్ద అప్రమత్తంగా ఉండాలి : ఎస్ భాగ్యలక్ష్మిరెడ్డి



నవతెలంగాణ - మక్తల్

బ్యాంకుల వద్ద కస్టమర్లకు లావాదేవీలు జరిపే సమయంలో అమౌంట్ ఇంటికి తీసుకెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని మక్తల్ ఎస్.ఐ.భాగ్యలక్ష్మి రెడ్డి సూచించారు. బుధవారం ఎస్ఐ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లా డుతూ బ్యాంకులలో, ఏటీఎంల వద్ద ప్రతిరోజు లావాదేవీలు జరపడానికి వచ్చే కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలని, అధిక మొత్తం లో డబ్బులు డ్రా చేసే సమయంలో, తీసుకొని వెళ్లే సమయంలో ఏమరపాటుగా ఉండరాదని తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఏటీఎంలో డబ్బులు డ్రా చేసే సమయంలో కొత్త వ్యక్తులకు ఏటీఎం కార్డ్స్ ఇవ్వరాదని, అపరిచిత వ్యక్తులు చెప్పే మాటలను నమ్మరాదని తెలిపారు. ప్రస్తుత కాలంలో బ్యాంకుల వద్ద దొంగలు అధిక మొత్తంలో లావాదేవీలు జరిపే వారిపై మాటు వేసి ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకుపోయే సమయంలో వెంట ఫాలో అయి మార్గ మధ్యలో ఎక్కడైనా ఆపిన ప్రజలందరు చూస్తుండగానే రెప్పపాటు కాలంలోనే దొంగతనాలు చేసి తప్పించుకొని వెళ్లడం జరుగుతుందని, బ్యాంకుకు వచ్చే ప్రజలు కస్టమర్లు జాగ్రత్తలు పాటించాలని , ఎక్కువ మొత్తంలో డబ్బులు ఉంటే ఇద్దరు ముగ్గురు ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎస్ఐ వెంకటస్వామి



నవతెలంగాణ -అలంపూర్

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకటస్వామి సూచించారు. బుధవారం అలంపూర్ మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అలంపూర్ పట్టణ ప్రజలకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. ఎటువంటి సైబర్ నేరాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయితే వెంటనే 1930 కి ఫోన్ చేయాలని లేదా దగ్గర్లో ఉన్న ఉన్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కల్వరాలలో మూడు ఇండ్లల్లో చోరీ



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాల్ల గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు మూడు ఇండ్లలో చోరీ చేసిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పోచ మోని లక్ష్మి పోచమోని ఎల్లమ్మ, మదిగని బుడ్డయ్య ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు తలుపులు పగలగొట్టి నగదు బంగారు వెండి ఎత్తుకు వెళ్లారు లక్ష్మి ఇంట్లో రూ.6000వేల నగదు, ఐదు తుల బంగారం ఆరు తులాల వెండి , ఎల్లమ్మ ఇంట్లో రూ.20000 నగదు , 8 గ్రాముల బంగారం, 20 తులాల వెండి బుడ్డయ్య ఇంట్లో 6000 నగదు ఐదు గ్రాముల బంగారం పది తులాల వెండి ఆభరణాలు అపహరించినట్లు బాధితులు తెలిపారు. సంఘటన స్థలాన్ని సీఐ కృష్ణ తోపాటు ఎస్ఐ రాణి క్లూస్ టీం డాగ్స్ తో పరిసరాలను పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

- ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల



నవతెలంగాణ - నారాయణపేట

పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ట్రైనీ కలెక్టర్ గరిమానరుల అన్నారు. ఎస్సి డెవలప్మెంట్ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు ప్రేరణ తరగతుల నిర్వహణలో భాగంగా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ లో నిర్వహించిన శిక్షణా శిబిరానికి ట్రైనీ కలెక్టర్ గరీమ నరుల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మార్చిలో జరగనున్న వార్షిక పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాకు, ఎస్సీ డెవలప్మెంట్ వసతి గృహాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి డీఎస్సీడీఓ ఉమాపతి, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, బీసీ సంక్షేమ అభివృద్ధి అధికారి అబ్దుల్ ఖలీల్, ఉపాధ్యాయులు స్వామి, సంగీత, నారాయణరెడ్డి, మధు, మహేష్, వసంత్ రావ్ నరసప్ప తో పాటుగా వసతి గృహ సంక్షేమ అధికారులు, వెంకటేష్, అనిత, అఫ్జల్, నిర్మల, జగదీశ్వర్ రెడ్డి సిబ్బంది పూజారి నర్సింహులు, వసంత్, ఫీబమ్మ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన

నవతెలంగాణ - నారాయణపేట

కార్మిక కర్షక వ్యతిరేక బడ్జెట్ కు వ్యతిరేకంగా జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త మోర్చ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధ వారం రోజు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర సన తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.వెంకట్రామా రెడ్డి, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు కే.కా శీనాథ్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో కార్మిక వర్గం డిమాండ్లను పరిష్కరించకపోగా కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేశారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మడానికి సులువు ఈ బడ్జెటును ప్రవేశపెట్టారని అన్నారు. బీమా రంగంలో 100 శాతం ఎఫ్డీఐ లను అనుమతించడం బీజేపీ నేతల దేశ భక్తి ఎక్కడుందన్నారు. వీటితో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను కేవలం కొంతమంది కార్పోరేట్ శక్తులకు కట్ట బెట్టడానికి ఈ బడ్జెట్‌ను తయారు చేశారన్నారు. కార్మిక వర్గం హక్కులను నాలుగు లేబర్ కోడ్స్ ద్వారా హరించే ప్రయత్నం చేస్తుందని, దేశంలో ఉత్పత్తి రంగంలో కీలకమైన రైతులు, వ్యవసాయ కార్మికులు, సంఘటిత కార్మికులు అసంఘటితరంగ కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా ఈ బడ్జెట్ రూపొందించారని అన్నారు.

ఈ కార్యక్ర మంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామరెడ్డి, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు కే.కాశీనాథ్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్, నర్సింహ, రైతు సంఘం జిల్లా అధ్య క్షులు అశోక్, వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సలీం, ప్రశాంత్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి, ప్రగతి శీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.యాదగిరి, నారాయణ, సిఐటియు జిల్లా నాయకులు బొమ్మన్‌పాడ్ బాల్ రామ్, వివిధ సంఘాల నాయ కులు వెంకట్రాములు హాజీ, నరహరి ,మోహన్, పవన్, రాములు, మజార్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



రైతుల అభిప్రాయం మేరకే పనులు చేపట్టాలి

- ఓపెన్‌కెనాల్ ద్వారా నీటిసరఫరా చేయాలి
- బాపూర్ రోడ్డుపై ధర్నా
- బీఆర్ఎస్ నాయకులు, రైతులు



నవతెలంగాణ - ఊట్కూర్

రైతుల అభిప్రాయం మేరకు నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా బాపూర్ గ్రామ సమీపంలో లిఫ్ట్ పంప్ హౌస్ నిర్మాణం పనులు చేపట్టాలని బీఆర్ఎస్ నాయ కులు మాజీ జెడ్పీటీసీలు అరవింద్ కుమార్, అశోక్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బాపూర్ గ్రామ రోడ్డుపై రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రైతుల అభిప్రా యం మేరకు పనులు చేయాలని, ఐదు ఎకరాల లోపు ఉన్న పేద రైతులు ఎక్కువ ఉన్నారని వారికి అధికారులు సమాచారం తెలుపకుండానే సర్వే చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. రైతులకు నష్టం జరిగితే సహించేది లేదన్నారు. ఓపెన్ కెనాల్ ద్వారా నీరు సరఫరా జరిగితే మండలంలోని పులిమామిడి చిన్న పొర్ల పెద్ద పొర్ల లక్ష్మీ పల్లి ముగ్ధం పూర్ బిజ్వర్ ఊట్కూర్ బాపూర్ తదితర గ్రామాల రైతన్నల కు సాగునీరు అంది లాభం జరుపు తుందన్నారు. పైప్ లైన్ ద్వారా నీరు తీసుకోవడం కోసం సర్వేలు చేయటం తో రైతులకు నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు మండలం రైతుల నష్టం జరిగితే గ్రామాలలో వెళ్లి రైతులకు ఓపెన్ కెనాల్ ద్వారా జరిగే లాభాల గురించి పైప్ లైన్ ద్వారా జరిగే నష్టాల గురించి రైతులకు ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న డిజైన్ ను మార్చి ఓపెన్ కెనాల్ ద్వారా నీళ్లు తీసుకుని వెళ్లే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. రైతులకు తెలపకుండా, సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి అవగాహన కల్పించకుండా, ఏకపక్షంగా సర్వే చేయించడం సరైనది కాదని వారు పేర్కొన్నారు. పోలీసుల సహకారంతో సర్వే చేయించడాని ప్రయత్నించడాని వారు తప్పు పట్టారు. పైప్ లైన్ ద్వారా చేస్తే మండలంలోని రైతులకు నష్టం జరుగుతుందని , అలాగే మక్తల్, నారాయణపేట నియోజకవర్గం ప్రజలకు రైతులకు అన్యాయం జరుగుతుందని ఆరో పించారు. రైతులకు లాభం కోసం అఖిలపక్షం నాయ కుల ద్వారా సమావేశం ఏర్పాటు చేయడం జరుగు తుందని పేర్కొన్నారు. రైతులకు సమాచారం ఇవ్వకుండా సర్వే చేస్తే తప్పకుండా అడ్డుకుంటామని వారు పేర్కొన్నారు. భూత్పూర్ చిన్న రిజర్వాయర్ వాటి ద్వారా నీటిని తీసుకుని వెళ్లడానికి ప్రయత్నం ఏమాత్రం సరైందికాదని జూరాల బ్యాక్ వాటర్ నుంచి ఓపెన్ కెనాల్ ద్వారా నీరు తీసుకుని వెళ్లాలని డిమా ండ్ చేశారు. ఎల్లప్పుడూ రైతులకు మద్దతుగా ఉంటామని రైతులు అధైర్యపడవద్దు అన్నారు. అధికా రులు రైతులకు విషయాలని తెలపకుండా సర్వే పనులు చేయటం సరైంది కాదని అన్నారు. రైతు లకు అవగాహన కల్పించి రైతుల అభిప్రాయం మే రకు సర్వే పనులు చేపట్టాలని సూచించారు. అనం తరం తిప్రస్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ సుమంగళ మాట్లాడుతూ రైతులకు నష్టం జరగకుండా సర్వే పనులు చేపట్టాలని అలాగే ఓపెన్ కెనాల్ ద్వారా సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. అనం తరం రైతులు తమ తమ అభిప్రాయాలను వెల్లడిం చారు. అంతకుముందు బుధవారం సంబ ంధిత అధికారులను రైతులు అడ్డుకున్నారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, తరుణ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, రైతులు పాల్గొన్నారు.



నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతలకు సహకరించాలి

నవతెలంగాణ - ఊట్కూర్

తెలంగాణ ప్రభుత్వం నారాయణపేట జిల్లా రైతులకు సాగునీరు త్రాగునీరు అందించేందుకు చేపడుతున్న నారాయణపేట - కొడంగల్ ఎత్తి పోతల పథకం పూర్తి కావడానికి రైతులు, అన్ని సంఘాలు అఖిల పక్ష నాయ కులు అందరూ కలిసి సహకరించాలని జల సాధన సమితి జిల్లా కో-కన్వీనర్ హెచ్. నర్సింహా బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అధికారులు కూడా రైతులకు సమాచారం ఇచ్చి వారి యొక్క అనుమానాలు తీర్చి పనులు ప్రారంభించాలని కోరారు. భూమి కోల్పోయిన రైతులకు సరి అయిన నష్టపరిహారం చెల్లించాలన్నారు. జిల్లా రైతుల అభివృద్ధి కోసం ఎవరు కూడా రాజకీయ జోక్యం చేసుకోకుండా రైతులకు నచ్చ చెప్పి వారికి తగిన నష్టపరిహారం ఇప్పించాలని కోరారు.

ఘనంగా ఎల్లమ్మ బండారోత్సవాలు



నవతెలంగాణ - మరికల్

మరికల్ గ్రామాలలో బుధవారం ఎల్లమ్మ బండారు ఉత్సవాలు జరుపుకుని ఉమ్మడి గోత్రాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కే.గోవర్ధన్, శ్రీనివాసులు, విజయకుమార్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలకు ఒకసారి ఆనవాయితీగా వస్తున్న తరతరాల నుంచి పసుపు బండారు తో నిర్వహి స్తున్నా మని తెలిపారు. అమ్మవారికి పసుపు బండారు తలపై చల్లుకొని కొత్త బట్టలు కట్టుకోవడం ఆనవాయితిగా వస్తున్న ఆచారాన్ని పాటిస్తున్నామని అన్నారు. మా వృత్తి గొర్రెల కాపురాలు, వ్యవసాయ, పనులు చల్లంగా చూడాలని, ఎల్లమ్మ తల్లిని వేడు కుంటూ మా కుటుంబ సభ్యులు, మాదాసి కురువ కులస్తులు, ఆయురా రోగ్యాలతో జీవించాలని ఎల్లమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకుని, మాదాసి కురువలు ఎల్లమ్మ బండారు ఉత్సవ జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాసికురువ రాష్ట్ర కార్యదర్శి రాఘవేందర్, గోడు పెద్ద లక్ష్మయ్య, బొంబాయి అనుమంతు, జె.మల్లయ్య, లంబడి రాములు, దండు పెద్ద నరసప్ప, ఉచ్చల శరణప్ప, దండు ఎల్లప్ప , కేడీఆర్, మాదాసి కురువ ఉమ్మడి గోత్రాల యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాదాసి కురువలు, ఆడపడుచులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భూమిలేని వ్యవసాయ కూలీలకు..

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూ.12 వేలు ఇవ్వాలి

- ఏఐపీకేఎంఎస్ నాయకులు



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని షహీద్ భగత్ సింగ్ భవన్ లో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు సమగ్ర కనీస వేతనాల చట్టం చేయాలని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఉపాధి హామీ కార్డుతో సంబంధం లేకుండా భూమిలేని వ్యవసాయ కూలీలకు రు.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వము ఈ సంవత్సర బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించలేదని, వ్యవసాయ కార్మికులను విస్మరించిందన్నారు. కార్మికుల రైతుల వ్యతిరేక బడ్జెట్ గా అభివర్ణించారు. వ్యవసాయ కూలీల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలను ఆమోదించారు. దేశంలో ఎలాంటి ఉపాధి లేకుండా పనులు దొరకక వలస పోతూనే ఉన్నారు. పేదల ఆకలి తీరేందుకు ఆహారం కోసం ఏడాది పొడుగునా బ్రతుకు తెరువుకై పట్టణాల బాట పడుతూనే ఉన్నారు. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ప్రభుత్వాలు భూమి అందించాలని, ఆహారం లేని వారందరికీ ఆహారం ఇవ్వాలని, ఇల్లు లేని వారం దరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో జీడీపీ పెరుగుతుందని ఒకవైపు చెప్తున్న దారిద్రం ఆకలి నిరుద్యోగం పెరిగిపో తున్నదని అన్నారు. రూపాయి విలువ పతన మవుతుందని అన్నారు. సామాన్య ప్రజల కొనుగోలు స్థాయి పడిపో తున్నది. సంక్షోభం తీవ్రమవుతున్నది. ఈ దశలో పెట్టుబడిదారుల సంపన్నుల ఆస్తులు పెరిగిపో తున్నాయి. కేంద్ర ప్రభుత్వాలు ప్రజలపై ప్రత్యక్ష పరోక్ష పన్నుల రూపంలో భారం పెంచు తున్నారు. దేశంలో రు.40 కోట్ల వ్యవసాయ కార్మికు లకు ఎలాంటి రక్షణ లేదన్నారు. సమగ్ర వ్యవసాయ కూలీల చట్టం కై పోరాడాలని పిలుపునిచ్చారు. సమావేశం జిల్లా అధ్యక్షులు సలీం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జీ.వెంకట్రాములు, ఎల్.కోటి చెన్నప్ప, సహాయ కార్యదర్శులు హాజీ మలంగ్, కనక రాయుడు వై.రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గాజులయ్యతండా ప్రాథమిక పాఠశాలకు.. సీసీ కెమెరాల వితరణ



నవతెలంగాణ - మరికల్

మండలంలోని గాజులయ్య తండాప్రాథమిక పాఠశాలలో బోధిస్తున్న నవీన్ కుమార్‌గౌడ్ తన స్నేహితుడు అయినా కొత్తకోట మండల కేంద్రానికి చెందిన కొత్త కాపు రాజవర్ధన్ రెడ్డి రెండు సీసీ కెమెరాలు బుధవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మా పాఠశాలకు అడిగిన వెంటనే కాదనకుండా రెండు సీసీ కెమెరాలు వితరణ చేసిన మా స్నేహితుడైన కొత్త కాపు రాజవర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం నూతన క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు రహీముద్దీన్, ప్రధాన కార్యదర్శి శశిధర్ రెడ్డి ,కోశాధికారి వెంకట్ రెడ్డి,మహిళా వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వరి , జాయింట్ సెక్రటరీ మహమ్మద్ కలీం, యామిని సాయి , ఆర్గనైజింగ్ సెక్రెటరీ కరుణాకర్ రెడ్డి, కల్చరల్ సెక్రెటరీ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పీజీ సెంటర్‌లో స్వాగత వేడుకలు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

స్థానిక నది అగ్రహారం వద్ద ఉన్న పీజీ సెంటర్ గద్వాల లో బుధవారం నూతన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఆహ్వానం పలికి స్వాగతించారు. పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ తర్వాత సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆటపాటలతో అలరించారు. ఆతర్వాత కార్యక్రమ ఉద్దేశాన్ని ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జూనియర్స్ , సీనియర్స్ సఖ్యతను పాటించి చదువుతూ తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, చదువుకున్న కళాశాలకు పేరుప్రతిష్టలు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు బండరపల్లి అరవింద్, డా. మంగళగిరి శ్రీనివాసులు, డా. గోపినాథ్ రాథోడ్, డా. మహేందర్, వి. గణేష్, డా. రావిశేరిన్, రంగారెడ్డి,



ఆంజనేయులు, గట్టయ్య, లక్ష్మయ్య, డా. వేణుగోపాల్ , శివశంకర్, నమ్రత, శ్రీనివాసులు అధ్యాపకేతర బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో కార్మికులు, రైతులకు అన్యాయం

- కార్మిక సంఘాలు, కిసాన్ మోర్చ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్మికులకు,రైతులకు సరిపడే విధంగా నిధులు విడుదల చేయకుండా తీవ్ర అన్యాయం చేసిందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బీ.ఆంజనేయులు,సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి అన్నారు. బుధవారం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కేంద్ర బడ్జెట్ పై జోగులాంబ గద్వాల జిల్లాలోని పాత బస్టాండ్ సమీపంలో కార్మిక సంఘాలు, కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్మికులకు,రైతులకు సరి పడే విధంగా బడ్జెట్ విడుదల చేయకుండా తీరని అన్యాయం చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం వారి రాజకీయ ప్రయో జనాల కోసం మాత్రమే ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, కార్మికులు, రైతుల సమస్యలను తీర్చడానికి ప్రవేశపెట్టలేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు అధిక బడ్జెట్‌ను కేటాయిస్తు, తెలంగాణకు తక్కువ బడ్జెట్‌ను కేటాయిస్తుందని ఇది కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేస్తుందని అన్నారు.ఉపాధి హామీ పథకంకి నిధులు ప్రవేశపెట్టాలని, తెలం గాణకు బడ్జెట్ పెంచి కార్మికులు, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరను ప్రకటించాలని, కార్మి కులకు వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతాంగ స మితి గోపాల్ యాదవ్,ఏఐటీయూసీ నాయకుడు వెంకట్రామిరెడ్డి, సీఐటీయూ నాయ కులు నరసింహ,ఏఐఎస్ఎఫ్ ఆర్గనైజింగ్‌కార్యదర్శి ప్రవీణ్ పాల్గొన్నారు.

'కులగణన'లో బీసీలకు తీవ్ర అన్యాయం

- బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



జోగులాంబ గద్వాల :

ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల జనాభా తగ్గి కేవలం ఒక వర్గం జనాభా ఎట్లా పెరుగుతుందనీ, రాష్ట్ర ప్రభుత్వం చేయించిన కులగణన సర్వే తప్పుల తడకగా, కాకి లెక్కలతో అశాస్త్రీయంగా ఉందనీ బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. బుధవారం అయిజ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 2014లో జరిపించిన ఎస్‌కేఎస్ ప్రకారం బీసీలు (ముస్లింలలోని బీసీలు కాకుండా) 51శాతం అని 1.85 కోట్లు నిర్ధారణ కాగా, అదిప్పుడు 46శాతం 1.64 కోట్లు శాతమేనని ప్రభుత్వం వెల్లడించడం, 5శాతం తగ్గించి చూపడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల జనాభాను తగ్గించి చూపడమే కాక, ఈ తప్పులతడక సర్వే నివేదికను అసెంబ్లీలో ఆమో దించడం, చట్టసభల్లో ప్రవేశపెట్టి ప్రజలకు తప్పుడు సమాచారమిచ్చి ప్రజాస్వా మ్యాన్ని అపహాస్యం చేయడం దారుణమని అన్నారు. రాజ్యాధికారంలో బీసీలను భాగస్వాములను చేయాలన్న చిత్తశుద్ధి అధికార కాంగ్రెస్ పార్టీలో పూర్తిగా లోపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో 42శాతం అమలు చేసే ఉద్దేశం కాని, బీసీలకు సబ్ ప్లాన్‌ను అమలు చేసే ఆలోచన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని అన్నారు. ఈ అశాస్త్రీయ కులగణన సర్వేతో తేటతెల్లమయ్యిందన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్‌లో చులకన భావం నెలకొందని చెప్పడానికి మంత్రిమండలి కూర్పే ఒక ప్రబల నిదర్శనమని అన్నారు. బీసీలలో అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూరు కాపు, యాదవ్, ముదిరాజ్, కురువలకు మంత్రివర్గంలో చోటివ్వకపోవడం, రాజ్యాధికారంలో న్యాయమైన వాటా దక్కక పోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. కులగణన సర్వేలో చోటుచే సుకున్న తప్పులను వెంటనే సరి చేయాలని, ఇచ్చిన హామీ మేరకు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్స్ కల్పించాలని, కేబినెట్ విస్తరణలో నలు గురు బీసీలకు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి గురవుతున్న బీసీలను బీఆర్ఎస్ మరింత సంఘటితపరుస్తూ న్యాయమైన హక్కులు, వాటా కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు మత్తాలి, దగ్గుపాటి తిరుమలేష్, చిన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగహన కలిగి ఉండాలి

- గద్వాల సీఐ టీ. శ్రీను



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల :

సాంకేతిక పరిజ్ఞానం తో కొత్త కొత్త మార్గాలలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, ఆశ, అత్యా శలే సైబర్ నేరగాళ్ల పెట్టు బడి అని గద్వాల సీఐ టీ. శ్రీను అన్నారు. బుధవారం ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు.. సైబర్ జాగృతి దివాస్ సందర్భంగా బుధవారం గద్వాల పట్టణం లో డిగ్రీ కాలేజ్ విద్యార్థులతో ఎస్‌వీఎం డిగ్రీ కళాశాల నుంచి కృష్ణ వేణి చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో జరుగు తున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహనతో వ్యవహరించి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సైబర్ నేరగాళ్లు ప్రజలనూ మోసం చేస్తున్న విధానాన్ని సీఐ కలశాల యువతకు వివరించారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బ్యాంక్ అధికారులు ఎవరూ కూడా ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగరనే విషయాలను గుర్తించాలని , బ్యాంక్ వారు ఎలాంటి మెసేజ్‌లు గాని, లింక్స్ పంపరని ఇట్టి విషయాలు యువత కుటుంబ సభ్యులకు తెలియజేయాలని అన్నారు.ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్‌కు వెళ్లి నిర్ధారించుకోవాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అంటూ ఏద్రై నా ప్రభుత్వ శాఖ వారు అని ఫోన్ చేసి ఓటీపీ వివ రాలు అడిగితే చెప్పవద్దని అన్నారు. ప్రజలు గ్రూప్‌లలో లేదా వ్యక్తిగత నెంబ ర్‌లకు అపరిచిత వ్యక్తుల నుంచి ఎస్ఎంఎస్ , ఈ మేయిల్స్ ద్వారా వాట్సాప్, ట్విట్టర్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేసి మోస పోవ ద్దని, అలా వచ్చే మెసేజ్‌లకు స్పందించవద్దు, చిన్నచిన్న తప్పిదాలతో తాము కష్టపడి సంపాధించిన డబ్బును పోగొట్టుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930కి సమాచారం అందించి NCRP portal (www.cyber-crime.gov.in)లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారన్నారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ ర్యాలీలో గద్వాల ఎస్ఐ కళ్యాణ్ కుమార్, కలశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీ పట్టాతో.. పీ.ఎల్.ఐ పాలసీ

- గద్వాల తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు ఎల్ సైదానాయక్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

డిగ్రీ పట్టా ఉంటే పీ.ఎల్.ఐ (పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్) పథకం వర్తిస్తుందని, తపాలా జీవిత బీమాతో ధీమాగా ఉండవచ్చని గద్వాల అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ ఎల్. సైదా నాయక్ ఈ సందర్భంగా డిగ్రీ పట్టా భద్రులకి తెలిపారు. బుధవారం పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకానికి సంబంధించిన అంశా లపై మీడియాతో ఆయన మాట్లాడారు. 19 సంవత్సరాల నుంచి 55 సంవత్స రాల వయసు మధ్య గల ప్రతి పట్టభద్రుడు తపాలా జీవిత బీమా పాలసీని పొందవచ్చునని అన్నారు. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ 141 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగస్తులతో పాటుగా పట్టభద్రులు కూడా పీ.ఎల్.ఐ పాలసీని పొందవచ్చని అన్నారు. పీ.ఎల్.ఐ పాలసీ ప్రారంభ సమయంలో ఆర్మీతో మొదలై కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులతో పాటుగా ఎయిడెడ్ ఉద్యోగులు మాత్రమే పాలసీలు చేసే వీలున్నదని, ఇప్పుడు డిగ్రీ పట్టభద్రులకు ఈ అవకాశం వచ్చిందని అన్నారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ పొంద వచ్చని అన్నారు. డిగ్రీ పట్టభద్రులు మినిమం పాలసీ వ్యాల్యూ రూ. 20,000/- నుంచి గరిష్టంగా రూ. 50,00,000/- వరకు పాలసీ పొంద వచ్చు అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండి కనీస విద్యార్హత ఉన్నవారు కూడా గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ 10 లక్షల వరకు పాలసీ చేసుకోవచ్చని అన్నారు. సహజ సిద్ధంగా ప్రమాదవశాత్తు సంభవించే ఎటువంటి మరణాలకైనా ఈ తపాలా శాఖ పాలసీ సేవలు వర్తిస్తాయన్నారు. పూర్తి సమాచారం కోసం దగ్గరలో గల తపాలా శాఖ కార్యాల యంని సంప్రదించాలని కోరారు. గద్వాల జిల్లా పరిధిలోగల పట్టభద్రులు (డిగ్రీ హోల్డర్స్) గ్రామీణులు పోస్టల్ శాఖ వారి ఈ పథకాలు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కర్నాటక పర్యటనలో మంత్రి జూపల్లి కృష్ణారావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వేసవికాలం ప్రారంభాన్ని దృష్టిలో పెట్టుకొని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు నీటిఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున కర్ణాటక నుంచి నీటి విడుదలకు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో బుధవారం కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు ఎమ్మెల్యేలు బృందం బయలుదేరింది. కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యను కలిసి నారాయ ణపూర్ రిజర్వాయర్ నుంచి జూరాలకు నీటిని విడుదల చేయాలని కోరనున్నట్లు తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగు, తాగునీటి అవసరాలకు 5 టీఎంసీల నీటిని అత్యవసరంగా విడుదల చేయాలని విన్నవించనున్న బృందం. మంత్రి జూపల్లి వెంట బెంగళూర్‌కు వెళ్లిన ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, గవినోళ్ల మధుసూదన్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

లాటరీ పద్ధతిలో ఎంపికైన ప్రతి లబ్ధిదారునికి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అద నపు కలెక్టర్ లక్ష్మీనారాయణ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్వాల జిల్లా కేంద్రంలోని సంఘాల చెరువు వద్ద 1275 గోన్ పాడు గ్రామం దగ్గర 25 ఇండ్లను ఇల్లు లేని పేదల కోసం, ఇళ్ల స్థలాలు కోల్పోయిన పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్మించిందని అన్నారు. లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేసి సంవత్సరం పూర్తయిన ఇప్పటివరకు లబ్ధిదారులకు ఇండ్లను పంపిణీ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేయకపోగా మళ్లీ దాదాపు 99 మందిని డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలోంచి తొలగిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం అధికార యంత్రాంగం స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ వార్డు స్థాయిలో పకడ్బందీగా సర్వే చేసి లక్కీ డిప్ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసినప్పుడు తప్పు ఎలా దొర్లుతుందని ప్రశ్నించారు. గతంలో కొంతమంది దళారులు ఇందిరమ్మ ఇళ్లను పేద ప్రజల పేరుతో కాజేసారని, వారు చేసిన పాపాలకు పేద ప్రజలను బలి చేయడం ఏ విధంగా సమంజసకరం అని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న రెండు పడక గదుల ఇళ్లలో నీరు, విద్యుత్, మరుగుదొడ్లు లాంటి మౌలిక సదుపాయాలు వెంటనే పూర్తి చేసి వేగంగా లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించే ప్రక్రియ పూర్తి చేయాలని, గతంలో లబ్ధి పొందిన వారితో సంబంధం లేకుండా లాటరీ పద్ధతిలో ఎంపికైన ప్రతి లబ్ధిదారునికి వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని లేని పక్షంలో లబ్ధిదారులను కలుపుకొని ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, రెండు పడక గదుల లబ్ధిదారులు రాముడు, షేక్ సాదిక్ , గంజిపేట ఆంజనేయులు , లక్ష్మి , జమున , అబ్బులమ్మ , నాగరాజు , ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి : బీఆర్ఎస్

జిల్లా కేంద్రంలోని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ బీ ఎం సంతోష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ గద్వాల జిల్లా కేంద్రంలోని దౌదర్ పల్లి గ్రామ సమీపంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో పేదల కళ్లల్లో సొంతింటి వెలుగులు చూడాలని, వారి కలలను నెరవేర్చాలని రెండు పడక గదుల ఇళ్లను నిర్మించి ఇవ్వాలని నిర్ణయించారన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని నిర్ణయించి, ఇళ్ల స్థలాలు గుర్తించి నిర్మాణాలు చేపట్టిందని, ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ.5 లక్షలు కేటాయించి నిర్మాణాలు పూర్తి చేశారని పేర్కొన్నారు. అందులో భాగంగానే గద్వాల జిల్లా కేంద్రంలోని దౌదర్ పల్లి గ్రామ సమీపంలో దాదాపు 1300 రెండుపడకల ఇండ్ల నిర్మాణం చేపట్టారని, అట్టి ఇండ్లకు గద్వాల పట్టణంలోని 37 వార్డులకు వార్డుల వారీగా దరఖాస్తులను స్వీకరించి రెవెన్యు అధికారులు, గద్వాల పురపాలక శాఖ ఆధ్వర్యంలో ఒకేరోజు జిల్లాస్థాయి అధికారుల సమక్షంలో అట్టి ఇండ్లను 2023 సంవత్సరంలో లాటరీ ద్వారా 771 మంది ఇండ్లు లేని నిరుపేదలకు ఎంతో పారదర్శకంగా కేటాయించడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత బీఆర్ఎస్ ద్వారా గెలిచిన స్థానిక ఎమ్మెల్యే పార్టీ మారి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు పొందిన వారి లిస్టులో అనూహ్యంగా దాదాపు 90 మంది పేర్లను తొలగించి అధికారపార్టీ నాయకుల అనుచరులకు అక్రమంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అమ్ముకునే కుట్ర జరుగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారంగా ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని, ప్రేమ ఉంటె కొత్తగా ఇండ్లు మంజూరు చేయించాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన ఇండ్లనే ఇందిరమ్మ ఇండ్లుగా చెపుతూ పేదల పొట్టకొడితే పేదల పక్షాన బీఆర్ఎస్ పెద్ద ఎత్తున పోరాటానికి కార్యాచరణ రూపొందించి పేదలకు అండగా ఉంటుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూములలో లాటరీ ద్వారా కేటాయించిన లబ్ధిదారులకు తక్షణమే ఇంటి తాళాలు ఇచ్చి స్వాధీనం చేయాలని, అదేవిదంగా గతంలో లాటరీ లో ఎంపికైన వారికి ప్రస్తుత జాబితాలో తొలగించిన లబ్ధిదారుల పేర్లను యధాస్థానంగా ఇండ్లు కేటాయించి వారికి కూడా ఇళ్ల తాళాలు ఇచ్చి ఇళ్ల స్వాధీనం చేయాలని బీఆర్ఎస్ తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి, రాము, తిమ్మప్ప గౌడ్, బజారి, రవి, శ్రీకాంత్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు

- రిలే నిరాహార దీక్షలకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు
- ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం ఆపాలి
- ఫ్యాక్టరీ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి డిమాండ్



నవ తెలంగాణ - అలంపూర్

రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ గ్రామ శివారులో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ బృందంతో కలిసి ఫ్యాక్టరీ నిర్మాణ స్థలం వద్ద పొరుగు గ్రామాల ప్రజలు గత 13 రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఎలాంటి అనుమతులు లేకుండా పరిశ్రమ యాజమాన్యం పరిశ్రమ నిర్మాణానికి పూనుకోవడం సరైనది కాదని, కనీసం గ్రామపంచాయతీ అనుమతి కూడా తీసుకోలేదని విమర్శించారు. 27 ఎకరాల భూమి పరిశ్రమ కోసం సేకరించామని చెబుతున్న యాజమాన్యం కేవలం 6 ఎకరాల 29 గుంటలకు మాత్రమే నాలా పర్మిషన్ రెవెన్యూ డిపార్ట్మెంట్ దగ్గర తీసుకున్నారని తెలిపారు. పరిశ్రమ నిర్మాణం కోసం సేకరించిన భూమికి ఆనుకుని గత ప్రభుత్వ హయాంలో దళితులకు ఇచ్చిన మూడెకరాల భూమికి సంబంధించిన 156 ఎకరాల భూమి ఉన్నదని, ఆ భూమిలో దళితులంతా సాగులో ఉన్నారని, పంటలు కూడా వేశారని అన్నారు. ఆ భూమి మొత్తం కాలుష్యానికి గురవుతుందని, 2009 సంవత్సరం వరదల కారణంగా చిన్నధన్వాడ గ్రామం ముంపుకు గురైన సందర్భంగా ఆ గ్రామ ప్రజలకు ఇంటి స్థలాల కొరకు సేకరించిన భూమి కూడా పరిశ్రమకు సేకరించిన భూమికి ఆనుకుని ఉన్నదని, ఇలాంటి చోట ప్రభుత్వం ఎలా అనుమతులు ఇచ్చిందని ప్రశ్నించారు.ప్రజల ఇబ్బందులను గమనించకుండా, ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా, పరిశ్రమ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం సరైనది కాదని అన్నారు. పరిశ్రమ ఏర్పాటు అయితే వచ్చే ఇబ్బందులు ధ్వనికాలుష్యం, వాయు కాలుష్యం, నీటి కాలుష్యం వీటివల్ల వచ్చే దుష్పరిణామాలు ఆరోగ్య సమస్యలు వీటన్నింటినీ పరిగణలోకి తీసుకోకుండా పరిశ్రమ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం ప్రజలను విస్మరించి కేవలం పెట్టుబడిదారులకు న్యాయం చేయడం కోసమే గతప్రభుత్వ వైఖరి ఉన్నట్లుగా అర్థమవుతుందని అన్నారు. పరిశ్రమ ఏర్పాటు అయితే ఇబ్బందులు ఎదురవు తాయని, తమ పచ్చటి పంట పొలాలు నాశనం అవుతాయని, తుంగభద్ర నది నీళ్లు కాలుష్యం అవుతాయని, రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ, చిన్న ధన్వాడ, నసనూరు, మాన్ దొడ్డి, చిన్న తాండ్రపాడు, నౌరోజీ క్యాంపు, పచ్చర్ల, తుమ్మిళ్ల ముండ్లదిన్నె, తాండ్రపాడు, గార్లపాడు తనగల తదితర గ్రామాల ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో నారాయణపేట జిల్లా మరికల్ మండలం చిత్తనూరు దగ్గర కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పార్లపల్లి దగ్గర నిర్మించిన ఇథనాల్ ఫ్యాక్టరీల పరిస్థితులు అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన ఈ ప్రాంత ప్రజలు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని, ప్రజల ఆందోళనను పరిగణలోకి తీసుకొని పరిశ్రమ యాజమాన్యం నిర్మించ తల పెట్టిన పరిశ్రమను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పరిశ్రమ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా గ్రామాల రైతులందరూ గత నాలుగు నెలలుగా నిర్విరామంగా వివిధ రూపాలలో పోరాటాలు కొనసాగించడం అభినందనీయమని గ్రామాలలో కమిటీలు వేయడం, ప్రజలను ఐక్యపరచడం భవిష్యత్తు పోరాటానికి నాంది అని తెలిపారు. రాజకీయ ప్రలోభాలు పెట్టిన, బెదిరింపులకు గురిచేసిన, అదరకుండా, బెదరకుండా ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. పోలీసు అధికారులు కేసులు పెట్టి భయపెట్టే ప్రయత్నాన్ని మానుకోవాలని, ప్రజాస్వామ్యయుతంగా పోరాటం చేసే హక్కు ఎవరికైనా ఉంటుందని, ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా పోరాడుతున్న రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని, అక్రమ కేసులు పెట్టి రైతులను ఇబ్బందులు పెడితే సిపిఎం పార్టీగా వారికి అండగా నిలిచి పోరాడుతామని తెలిపారు. ఒకవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుమతులు ఇస్తూ మరోవైపు స్థానికంగా అదే పార్టీకి సంబంధించిన నాయకులు పరిశ్రమను వ్యతిరేకిస్తున్నామంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందని, నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే కేంద్ర ప్రభుత్వంతో ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయించాలని అన్నారు.రైతులు చేస్తున్న దీక్షల దగ్గరికి వెళ్లి మద్దతు తెలిపిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి తో పాటు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఏ. పరంజ్యోతి, రేపల్లె దేవదాసు, జీకే ఈదన్న, మద్దిలేటి, రమేష్, రాజోలి మండల కార్యదర్శి విజయ్ కుమార్, కెవిపిఎస్ నాయకులు సామేలు, కర్ణ, దినకర్, సత్య రాముడు తదితరులు ఉన్నారు.

లక్షల డప్పుల - వేల గొంతుల ప్రదర్శన వాయిదా

- ఎమ్మార్పీఎస్ నాయకులు పోగుల రాజేష్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఫిబ్రవరి 7న చేపట్టాల్సిన వేల గొంతులు - లక్షల డప్పుల సాంస్కృతిక మహాప్రదర్శనను వాయిదా వేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ప్రకటించారనీ, ఈ విషయాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు గమనించాలని జిల్లా నాయకులు పోగుల రాజేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని మాదిగ, ఉప కులాల ప్రజలు గమనించాలని , ఎస్సీ వర్గీకరణకు శాసన సభ ఆమోదం చేసిన నేపథ్యంతో దానిలో జరిగిన లోపాలను సవరించాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉన్నదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటికే వాహనాలు బుక్ చేసుకున్న మాదిగ, ఉపకులాలకు కృతజ్ఞతలు తెలిపారు. తేదీని మళ్లీ ప్రకటింస్తామని పేర్కొన్నారు.

నో పార్కింగ్‌లో వాహనాలు నిలిపితే 'వీల్ లాక్

- ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల పట్టణంలో పొరపాటున నో పార్కింగ్‌లో వాహనం పెడితే వాహనాలకు 'వీల్ లాక్' చేయడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు పేర్కొన్నారు. జరిమానా చెల్లించాకే అది తీసి, వాహనం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బుధవారం గద్వాల పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో ఉన్న లింగం బావి దగ్గర రోడ్డుపైన ఎలాంటి అనుమతులు లేకుండా ఉంచిన వాహనాలకు ట్రాఫిక్ ఎస్ఐ తన సిబంది కలిసి స్వయంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ గద్వాల పట్టణం కి ఒక ప్రత్యేకత ఉందని, ఎంతోమంది పర్యాటకులు వస్తున్నారని, అయితే రహదారి నియమాలు, భద్రత పాటించకపోవడం వల్ల రోజూ కనీసం ఒకరిద్దరు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పట్టణ ప్రజలకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించి, రహదారి భద్రత పాటించేలా, ప్రమాదాలు నివారిం చేందుకు యత్నిస్తున్నామన్నారు. నో పార్కింగ్‌లో వాహనాలు పెడుతున్నారని, ఫుట్ పాత్‌లు ఆక్రమిస్తున్నారని, వీటికి చెక్ పెట్టేందుకే తొలుత చర్యలు చేపట్టామన్నారు. ప్రజలు ఇందుకు సహకరించాలన్నారు. మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం వంటివి కూడా నివారిస్తామన్నారు.డ్రంకన్ డ్రైవింగ్‌పై దృష్టి పెట్టామని, మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పలు వాహనాలకు వీల్ లాక్స్ వేశారు.

సీఎం చిత్రపటానికి పాలభిషేకం



నవతెలంగాణ ధరూర్

కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీల మేరకు కుల గణన, ఎస్సీ వర్గీకరణ జరిగిందని, ఇదీ కాంగ్రెస్ విజయమని జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ అన్నారు. మంగళవారం అసెంబ్లీలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో మంత్రివర్గం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ బీ.ఎస్.కేశవ్, బీసీ,ఎస్సీ కులాల నాయకులతో కలిసి పాలభిషేకం చేశారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ బీసీలపై బీఆర్ఎస్‌కు ఉన్న చిత్తశుద్ధి ఏమైందని, గతంలో ఒకరోజు సర్వే చేసి నివేదిక బయట పెట్టని బీఆర్ఎస్ నాయకులు బీసీ కులగణనపై మాట్లా డుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుల గణన, ఎస్సీ వర్గీకరణ సాహసోపేత నిర్ణయమని పేర్కొన్నారు. ఇప్పటికైన బీఆర్ఎస్ నేతలు అవాకు చెవాకులు మాట్లాడటం మానుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ టీపీసీసీ నాయకులు గంజిపేట్ శంకర్,పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జమ్మిచేడు ఆనంద్,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,ఓ.బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి,మధుసూదన్ బాబు,అమరవాయి కృష్ణారెడ్డి,అల్వాల రాజశేఖర్ రెడ్డి,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, డీ.ఆర్.శ్రీధర్, భాస్కర్ యాదవ్,సురేష్, మహేష్, పాతపాలెం ఆనంద్ గౌడ్ జగదీష్, రాము యాదవ్, కృష్ణయ్య గౌడ్,పటేల్ శ్రీనివాసులు, కౌసర్ బేగ్, దినేష్, కరాటే సత్యం, బీ.ఆర్. ఇమ్మనేయిల్, యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ యేసు, కోళ్ల నర్సింహులు,సంకటి రాజేష్ కుమార్, సతీష్, రవీందర్ రెడ్డి, ధోని , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వినూత్నంగా మధుసూదన్‌బాబు జన్మదినం



నవతెలంగాణ - మల్దకల్

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు జన్మదినం సందర్భంగా మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో కలంగడి పండు కోసి జన్మదిన వేడుక జరుపుకు న్నారు. కాంగ్రెస్ జిల్లా, తాలూకా మండల, పట్టణ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

ఎదిగే పిల్లల సాధికారతకు కృషి : అదనపు కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కౌమార బాల బాలికల సంపూర్ణ ఎదుగుదల, ఎదిగే పిల్లల సాధికారతకు కృషి చేసే సంఘమే కిశోర బాలికల సంఘం అని జిల్లా అదనపు కలెక్టర్ నరసింగా రావు అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో అలంపూర్ క్లస్టర్ లోని ఏడు మండలాలకు సంబంధించిన గ్రామ సంఘాల అధ్యక్షులు, గ్రామ సంఘం సహాయకులతో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని మహిళలను బలోపేతం చేసేందుకు ఇదొక సామాజిక వేదిక అని, వ్యక్తిగత సమస్యలే కాకుండా గ్రామంలోని పిల్లల సమస్యలకు పరిష్కారం వెతికే సామాజిక దీపికా అని అన్నారు. ముఖ్యంగా కుటుంబ స్థాయిలో ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, మగ పిల్లలకు 21 సంవత్సరాల వరకు వివాహాలు చేయకూడదని, పిల్లల్ని పనికి పంపకుండా ప్రతి రోజు బడికి వెళ్ళే విధంగా చూడాలని, అన్నారు. గ్రామ స్థాయిలో మహిళా సంఘాల బాధ్యతను తెలు పుతూ గ్రామంలోని ఆడ పిల్లలకు సమస్యాత్మకంగా ఉండే ప్రదేశాలు పరిస్థితులు ఏమిటో తెలుసుకుని, పిల్లల హక్కుల భద్రత విషయాలపై తల్లిదండ్రులకు తోటి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 331 కిశోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 13 నుంచి18 సంవత్సరాలలోపు 3573 మంది కిషోర్ బాలికలను పెట్టి సంఘాలలో చేర్పించినట్లు తెలిపారు. ఇంకను మిగిలిన వారందరినీ సంఘాలలో చేర్పించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో యూనిసెఫ్ స్టేట్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ, సర్ప్ డైరెక్టర్ సునీత, సర్ప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జమున, సెర్ప్ ప్రాజెక్ట్ మేనేజర్ సరిత, ఏపీడి నరసింహులు, గ్రామ సంఘాల అధ్యక్షులు, సహాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

నవతెలంగాణ - మల్దకల్

గద్వాల పట్టణంలోని గంజిపేట్ కాలనీలో పద్మమ్మ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, బాధితకుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, నాయకులు జమ్మిచేడు ఆనంద్, తిమోతి, సురేష్, కౌసర్‌బేగ్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, రవీందర్ రెడ్డి ,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

